నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 16-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 165 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

ఉత్తుత్తి మాట
పులి బతికే ఉంది
వేట మొదలు

కంటి వెలుగు
చీకటి లో అంధత్వం
కాంతి చేతోడు

కలలతటాకం
కలువ తుంపురులు
వెన్నెల నీడ

నేలచూపులు
సూర్యచంద్ర తారలు
తిండిగింజలు.

విష సలీలం
దప్పిక మృత్యు గీతం
నరదైత్యులు

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజయి

విశ్వ సినీ ప్రపంచాన
ఆరారార్ ఆస్కార్ !
వీర నాటు యాస భాష
గెలుపొందె పురస్కార్ !.

సంగీతం సాహిత్యం
కీరవాణి చంద్రబోస్ !
శిఖరమెక్కె బాహుబలిగ
రాజమౌళి శెహభాష్ !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

డా॥ ఎన్. గోపికి భారతీయ భాషా పరిషద్ పురస్కారం



కోల్‌కతాలోని భారతీయ భాషా పరిషద్ తెలుగు లో ప్రముఖ కవి డా॥ ఎన్. గోపికి ప్రతిష్టాత్మకమైన "కృతిత్వ సమగ్ర సమ్మాన్" పురస్కారాన్ని ప్రకటించింది. అవార్డు ప్రదానోత్సవం (అలంకరణ్ సమారోహ్) ఏప్రిల్ 8, 2023 సాయంత్రం 4 గం॥కు కోల్‌కతాలోని పరిషద్ సభాగారంలో జరుగుతుంది. పురస్కారం కింద లక్ష రూపాయల నగదు, అంగవస్త్రం, సైటేషన్‌లను బహూకరిస్తారు. 2020 మార్చిలో జరగాల్సిన ఈ కార్యక్రమం కరోనా కారణంగా మూడేళ్లు ఆలస్యంగా జరుగుతుంది. ఈ మేరకు పరిషద్ అధ్యక్షురాలు డా॥ కుసుమ్ ఖేమాని ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేదాకా పోరాడతాం : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 15: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్సీ, భారత్ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాల్సిందేనని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేదాకా పోరాడతామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం, మహిళా సంఘ ప్రతినిధులతో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని లే మెరిడియన్ హోటల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాల్సిన అంశంపై ఇందులో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని.. కానీ అవి అమలు కావడం లేదని తెలిపారు.

'ఆకాశంలో సగం.. ధరణిలో సగం.. అవకాశంలో సగమని మహిళలకు సమానమైన స్థానం ఉండాలని మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం భారత్ జాగృతి ఆధ్వర్యంలో పోరాడుతున్నాం. మహిళా బిల్లు ఆమోదం కోసం మొన్న జంతర్‌మంతర్‌లో ధర్నా చేశాం. దీనికి కొనసాగింపుగా ఇవాళ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించబోతున్నాం. ఇందులో అన్ని పార్టీలను పిలుచుకుని పార్లమెంటులో ఏం చేయాలనే దానిపై చర్చిస్తాం. వారి మద్దతు కూడగడతాం.. ఈ మీటింగ్‌కు రాని పార్టీలపై భవిష్యత్తులో ఒత్తిడి పెంచి కలిసొచ్చేలా చేస్తాం' అని కవిత తెలిపారు.

అదానీ అంశంపై ఢిల్లీలో ప్రతిపక్ష ఎంపీల నిరసన..

న్యూఢిల్లీ, మార్చి 15: అదానీ అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ఢిల్లీలో ప్రతిపక్ష ఎంపీలు నిరసనకు దిగారు. పార్లమెంటు నుంచి ఈడీ ఆఫీస్‌కు వారు ర్యాలీగా బయలుదేరారు. అదానీ-హిండెన్ బర్గ్ వ్యవహారంపై విచారణ చేయాలంటూ ఈడీకి మెమొరాండం సమర్పించేందుకు ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు. తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మినహా అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

అయితే, ఢిల్లీలోని విజయ్ చౌక్ దగ్గర ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని పోలీసులు ప్రకటించారు.

విజయ్ చౌక్ పరిసరాల్లో సెక్షన్ 144 అమల్లో ఉన్నందున అక్కడ ఏ ఆందోళనలను, నిరసనలను అనుమతించబోమని అదానీ అంశంపై ర్యాలీ చేపట్టిన విపక్ష ఎంపీలకు సమాచారం ఇచ్చారు.

పార్లమెంట్ నుంచి ఈడీ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్తున్న ఎంపీలు విజయ్‌చౌక్ వైపు రాకుండా పోలీసులు ఈ ప్రకటన చేశారు.

కాగా, విపక్ష ఎంపీలు ర్యాలీలో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

అదానీ అంశంపై విచారణ జరిపించాలని, అంతేగాక ఆ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్లకార్డులను ప్రదర్శించారు.

కలుంకూరిగుట్ట కథా సంపుటికి రజనీశ్రీ పురస్కారం



జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ ఏటా ఇరు రాష్ట్రాలకు సంబంధించిన సాహిత్య సృజనకు ప్రదానం చేసే ప్రతిష్టాత్మక రజనీశ్రీ కథా పురస్కారం 2023 సంవత్సరానికి గాను 'చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన కె.వి. మేఘనాథ్ రెడ్డి రచించిన కలుంకూరిగుట్ట' ఎంపికైనట్టు పురస్కారం కన్వీనర్, కరీంనగర్ జిల్లా అదనపు పాలనాధికారి జి.వి. శ్యాంప్రసాద్ లాల్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రాయలసీమ మాండలికంలో సామాజిక జీవితాలను,అక్కడి వర్షాభావ పరిస్థితులను అత్యంత సహజంగా అక్షరీకరించిన పుస్తకం కలుంకూరిగుట్ట కథా సంపుటి అని వారు ఈ సందర్భంగా రచయితను అభినందించారు.

వివేక వాణి



చరిత్రలో నేటినిజం



తెలంగాణకు రోల్ మోడల్ చెన్నూరు- దశ దిశ మార్చిన సుమన్: హరీష్

కరీంనగర్, మార్చి 15: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రానికి చెన్నూరు నియోజకవర్గ రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో 204 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ నాలుగేళ్లలో చేసి చూపారన్నారు. చెన్నూరు నియోజకవర్గం నిధుల వరద పారుతోందని, అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధి చెంది రాష్ట్రానికి రోల్ మోడల్ గా మారడం హర్షణీయమన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మొదటి స్థానంలో ఉన్న బాల్క సుమన్ చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో సైతం మొదటి స్థానంలో ఉండడం అభినందనీయం అన్నారు. చెన్నూరు దశ, దిశ సుమన్ మార్చారని ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అన్నారు. రామారావు పేట ప్రజలు గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబులను రోడ్డు కోసం అడ్డుకున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. రోజు 204 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగడం ప్రజలందరూ గమనించాలన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి కొప్పుల.. ఏప్రిల్ 5లోగా పూర్తి చేయాలని ఆదేశం

హైదరాబాద్, మార్చి 15: హైదరాబాద్ హుస్సేన్ సాగర్ తీరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహ పనులు పూర్తి కావొచ్చాయి. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు విగ్రహ నిర్మాణ పనులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను భవిష్యత్ తరాలు నిత్యం స్మరించుకునేలా హుస్సేన్ సాగర్ తీరంలో ఈ భారీ విగ్రహ నిర్మాణం తలపెట్టినట్లు తెలిపారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంత్రి పురస్కరించుకుని ఈ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.

ఏప్రిల్ 14న అట్టహాసంగా నిర్వహించే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు దేశంలోని పలువురు ప్రముఖులు హాజరవుతారని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. కాబట్టి ఏప్రిల్ 5 లోపే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా వేగంగా పనులను గడువులోపు పూర్తి చేయాలని వర్క్ ఏజెన్సీ లకు సూచించారు. ప్రధాన విగ్రహం, ల్యాండ్‌స్కేప్ ఏరియా, రాక్ గార్డెన్, లాన్స్‌లో ప్లాంటేషన్, పార్లమెంట్ ఆకృతి వచ్చే స్థంభాల సాండ్‌స్టోన్ వర్క్స్, వాటర్ ఫౌంటైన్, పార్కింగ్ ఏరియా, మెయిన్ ఎంట్రన్స్ క్లాడింగ్ వర్క్స్, గ్రానైట్ ఫ్లోరింగ్, అధునాత ఆడియో, వీడియో రూం తదితర అన్ని రకాల పనులకు చార్ట్ రూపొందించుకుని.. ఓ ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అందుకు సరిపడా మ్యాన్‌పవర్‌ను పెంచాలని సూచించారు.

మతాల పేరిట పిల్లల్లో విషం నింపకండి.. కలిసిమెలిసి ఉండాలని నేర్పుదాం : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, మార్చి 15:ఎక్కడ శాంతి ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని, అందరం కలిసి మెలిసి ఉన్నాం కాబట్టి కరీంనగర్‌ను గొప్ప నగరంగా అభివృద్ధి చేయగలిగాం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పీస్ కమిట సమావేశానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకొని మత సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. మతాన్ని కొందరు రాజకీయాలకు వాడుకుంటారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలనీ, పిల్లల మనసుల్లో మతాల పేరిట విషం నింపకుండ కలిసి మెలిసి ఉండడం నేర్పించాలని సూచించారు. కరీంనగర్‌కు ఎంతో ఘన చరిత్ర ఉందని, ఒకప్పటి నగరానికి ఇప్పుడు తేడా గమనించాలన్నారు. వేల కోట్ల రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి చూసి నేడు నగరానికి సినీ ఇండస్ట్రీ తమ పెద్ద పెద్ద కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. నగరంలో శాంతి భద్రతలు బాగున్నాయి కాబట్టే పర్యాటకంగా హైదరాబాద్ తరవాత కరీంనగర్ అభివృద్ధి చెందిందని అన్నారు. అందరం కలిసి మెలిసి ఉన్నాం కాబట్టి అభివృద్ధి సాధ్యం అయిందని, సేఫ్ సిటీగా కరీంనగర్ ఖ్యాతిగాంచేలా అన్ని మతాలు కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

అన్ని మతాలను ప్రేమించే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలో అన్ని కులాలు మతాలు తమ పండగలను సమానంగా జరుపుకోవాలని క్రిస్మస్, రంజాన్, దసరా పండగలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే నెలలో పవిత్ర రంజాన్ మాసంలో మీరు కోరుకున్న ఫలాలు దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులు చేయాలని, తాగునీరు ఉండేలా చూడాలని, నల్లా నీరు సమయాను సారం సరఫరా చేయాలని, వీధిదీపా లు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నైట్ మార్కెట్లు, ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కర్ణన్, సీపీ సుబ్బరాయుడు అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్ శ్యామ్ ప్రసాద్ లాల్, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, మేయర్ సునీల్ రావు, పోలీస్, రెవెన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధుకర్ వైద్యుల పుస్తకాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఈనెల 12న రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస్ మండలి సామాజిక సాంస్కృతిక చైతన్య వేదిక 30వ వార్షికోత్సవ వేడుకలలో ప్రముఖ కవి మధుకర్ వైద్యుల రచించిన 'సువద్ధి'కథల సంపుటి, 'వలపోత', 'బొగ్గుపూలు' కవితా సంపుటుల ఆవిష్కరణలో మౌనశ్రీ మల్లిక్, బైస దేవదాసు, డా॥ నాళేశ్వరం శంకరం, ఆవిష్కర్త రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్, మధుకర్ వైద్యుల, డా॥ పత్తిపాక మోహన్, దైవజ్ఞశర్మ, కోట్ల వేంకటేశ్వర రెడ్డి, కందుకూరి శ్రీరాములు.

నిజాం సాగర్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

కామారెడ్డి, మార్చి 15: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా నిజాం సాగర్ బ్రిడిని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

నిజాంసాగర్ – పిట్లం రహదారిలో మంజీరా నదిపై నూతనంగా రూ. 25 కోట్లతో బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో తెలంగాణ– కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలు సాఫీగా సాగనున్నాయి.

కామారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్‌కు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శోభరాజు, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఆర్మూర్ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌తో పాటు పలువురు స్వాగతం పలికారు.

రామదాసు గొప్ప వాగ్గేయకారుడు

నటీనటులు, నిర్వాహకులతో డా॥కె.వి.రమణాచారి

తెలంగాణకు చెందినరామదాసు గొప్ప వాగ్గేయ కారుడని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. త్యాగరాయ గానసభలో మంగళవారం సాయంత్రం జనతా సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాద్రి రామదాసు చరితం నాటక ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి మాట్లాడుతూ నాటక కళాకారులు ఎక్కువగా పేదరికంలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రామదాసుగా వీడీఎస్ రాజు, తానీషాగా రామకృష్ణ, కబీర్‌గా కృష్ణ నటించి నాటక ప్రదర్శనను రక్తికట్టించారు. హెచ్ఎండీఏ ఒఎస్‌డీ రామ్‌కిషన్ అధ్యక్షత వహించిన సభలో సాహితీవేత్త కసిరెడ్డి వెంకటరెడ్డి , అర్వింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట-మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం జానపద కళలను గుర్తించి వాటికి పునర్‌వైభవం తీసుకువస్తుందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో నటరాజ్ అకాడమీ, మాంగళ్యం ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సకల కళల జానపద ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాల్లో అనేక కళారూపాలు విస్మరణకు గురయ్యాయని కళలు, కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దన్నారు. అనంతరం పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు వివిధ జానపద కళారూపాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గణేష్ గుప్తా, ఎన్.ఆర్.ఐ. శరత్ చంద్రారెడ్డి, నటరాజ్ అకాడమీ వ్యవస్థాపకులు నల్లా గిరి పాల్గొన్నారు.

'బూర్గుల' బహుభాషావేత్త



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా.

మహా మహులైన పెద్దలను స్మరించుకుంటే చరిత్రను స్మరించుకున్నట్టేనని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. నాగోలులోని ఉప్పల శ్రీనివాస్ గుప్తా క్యాంప్ కార్యాలయంలో ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బూర్గుల రామకృష్ణారావు జయంతిలో ఆయన పాల్గొని బూర్గుల చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ నిజాం పాలన నుంచి విముక్తి లభించాక హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఎన్నో అద్భుత సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. అప్పటి వరకు ఉర్దూ మాధ్యమంలోనే బోధన జరుగుతున్న తరుణంలో తెలుగుతో పాటు ఇతర భాషలు కూడా చదువుకునేలా ఆయన సంస్కరించారు. ప్రముఖ సాహితీవేత్త అమ్మంగి వేణుగోపాల్ మాట్లాడుతూ.. బూర్గుల పరిపాలనా దక్షతను వివరిస్తూ ఆయన గొప్ప కవి, బహుభాషా ప్రవీణతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆకృతి సుధాకర్, బుర్రా మోహనకృష్ణ, జ్యోతి పాల్గొన్నారు.

చిక్కా దేవదసుకు సేవాభూషణ్ అవార్డు ప్రదానం

దేవదాసుకు అవార్డు బహూకరిస్తున్న అతిథులు.

ఓంకార సత్సంగ వ్యవస్థాపక అధ్యక్షుడు, చేనేత వర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసుకు సేవా భూషణ్ అవార్డు బహూకరించారు. సెవెన్‌హిల్స్ సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం త్యాగరాయ గానసభలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, సామాజిక వేత్త కొత్త కృష్ణవేణి దివ్యాంగుల హక్కుల పోరాట వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, టీవీ నిర్మాత, దర్శకులు, డి. సురేష్‌కుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మలు, దేవదాసును సత్కరించి అవార్డు బహూకరించారు.

నేటినిజం
సాహితీ కిరణాలు
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 16-3-2023

నానీలు

ఊరు ఊరంతా
పాలాభిషేకాలు
వెలిశాడేమో
మరో స్వామీజీ!

ఊరి సదస్సులో
రాజకీయ మొసళ్ళు
ఓటరు గజరాజులూ
జాగ్రత్త.

-సోమేపల్లి
వెంకటసుబ్బయ్య
9000004565



గుంపురాలు

మనస్ఫూర్తి మాటలు
కొందరివి
మనీస్ఫూర్తి మాటలు
మరికొందరివి.

ఈ నేలను
చులకన చేయకు
నేలకొరిగిన
త్యాగాలను మరువకు.

కన్నీళ్ళనెందుకు
కట్టడి చేస్తావు?
మనసు మబ్బును
ఎంతసేపు మోస్తావు

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

మృణాళిని

కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్‌గా మృణాళిని ఎన్నిక

కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని ఎన్నికయ్యారు. ఢిల్లీలోని రవీంద్రభవన్‌లో జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. తెలుగుభాష ఔన్నత్యానికి మృణాళిని చాలా కాలంగా సేవలందిస్తున్నారు. కథకురాలిగా, వ్యాసకర్తగా, పరిశోధకురాలిగా, పాత్రికేయురాలిగా ఆమె పలు కోణాల్లో భాష ఉన్నతి కోసం కృషి చేస్తూ వస్తున్నారు. మృణాళినితో పాటు రచయిత మందలపర్తి కిషోర్ ఆంధ్రప్రదేశ్ పక్షాన, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, కవి, పాత్రికేయుడు ప్రసేన్ తెలంగాణ పక్షాన తెలుగు విభాగం కౌన్సిల్ సభ్యులుగా

కిషోర్ ఎస్వీ. సత్యనారాయణ ప్రసేన్

ఎన్నికయ్యారు. కన్వీనర్ పదవి కోసం మృణాళిని, ఎస్వీ సత్యనారాయణ పోటీ పడ్డారు. మృణాళినికి 33 ఓట్లు, ఎస్వీ సత్యనారాయణకు 28 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఆమె ఐదు ఓట్ల తేడాతో గెలిచారు. కన్వీనర్‌గా ఎన్నికైన మృణాళినిని, మిగతా ముగ్గురు మండలి సభ్యులను అకాడమీ కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తదితరులు అభినందించారు. గతంలో ఓ పర్యాయం మృణాళిని తెలుగు విభాగం కౌన్సిల్ సభ్యురాలిగా ఐదేళ్లపాటు పనిచేశారు. తెలుగు విభాగంలో ఆమె తొలి మహిళా కన్వీనర్ కూడా కావటం విశేషం. ఈ పదవిలో ఆమె ఐదేళ్లపాటు కొనసాగనున్నారు.

రావూరి భరద్వాజ జీవితం ఆదర్శనీయం

రావూరి భరద్వాజ జీవితం అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. జీవి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీ గార్డ్స్‌లోని రమణాచారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాహిత్య, నృత్య సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ స్మారక సాహితీ పురస్కారం రూ.10వేల నగదుతో నన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, రావూరి కాంతమ్మ స్మారక నృత్య సేవా పురస్కారం రూ. 5వేల నగదుతో టి.వి. శిరీషకు అందజేశారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ, భరద్వాజ రుషితుల్యుడని, ఆయన తెలుగువారి రవీంద్రనాథ్ ఠాగూర్ అని పేర్కొన్నారు. ఆకాశవాణి ద్వారా బాల సాహిత్యంతో పిల్లల కోసం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ రావూరి పేదవాడైనా గొప్ప సాహితీ మూర్తిగా వెలుగొందారని కొనియాడారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు లంక లక్ష్మీనారాయణ, రావూరి వెంకట కోటేశ్వరరావు, గుదిబండి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

దానిపేరే ప్రతిభ

ఎవరినది వరిస్తుందో తెలియదు
ఎవరినది అలరిస్తుందో తెలియదు
అది నిత్య చైతన్య స్రవంతి
శిశిర గర్భంలో దాగిన వాసంతి.

ఇవ్వాళ నీలో, రేపు నాలో
విశ్వమంతటా వికసిస్తుంది
విద్యుత్తులా ప్రభవిస్తుంది.

దానికి కులమెక్కడ? మతమెక్కడ?
తారతమ్యం, ద్వేషం దానికెక్కడ?

పాత కొత్తల్ని పట్టించుకోని
నవ నవోన్మేషశీలిని అదే
వయస్సుతో సంబంధం లేని
మనసున్న మహత్తర శక్తి అదే

ఎన్ని రూపాలు దానికి!
అది నిజంగా లలిత కళా రూపిణి
భువిపై దివిని నిల్పే జగన్మోహిని!
ఆలస్యం చేస్తారెందుకు?
అమృత ఘడియలు లేవనా?
మీనమేషాలు లెక్కిస్తారెందుకు?
ఆహ్వానించండి మనః పూర్వకంగా
దోసిళ్లతో త్రాగండి మెదళ్లనిండా
విహరించండి విశ్వవీధుల గుండా
ఇంతకూ అదేమిటనే కదా
మీ ప్రశ్న
దానిపేరే 'ప్రతిభ'
సహస్ర సూర్య సమప్రభ.

- ఆచార్య మసన చెన్నప్ప
సెల్:9885654381

"సింపుల్ సుభాషితాలు-2", "మతిమరుపు మనుషులు, అవయవాల ఆత్మఘోష" పుస్తకాల ఆవిష్కరణ

ఈనెల 12న కళా లలిత కళా వేదికలో కళ్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "సింపుల్ సుభాషితాలు-2", "మతిమరుపు మనుషులు, అవయవాల ఆత్మఘోష" పుస్తకావిష్కరణలో కళా తాటికొండ, రాధాకుసుమ, ఎ.ఎల్. కృష్ణారెడ్డి, డా॥వి.డి. రాజగోపాల్, బిక్కికృష్ణ, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సాధనాల వేంకటస్వామి నాయుడు, మంజుల సూర్య, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి.

నానీలు

విలువల వృక్షానికి
డబ్బు చెదలు
శిథిలావస్థలో
ఆధునిక లోకం.

పిల్లల చుట్టూనే
పరిభ్రమణం
అమ్మకు ఇప్పుడు
మోకాళ్ళ నొప్పులు

-ఎన్. లహరి
9885535506

మధురాంతకం నరేంద్రకు సాహిత్య అకాడమీ అవార్డు

తాను రాసిన మనోధర్మపరాగం నవలకు తెలుగు రచయిత మదురాంతకం నరేంద్ర ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు-2022ను అందుకున్నారు. రెండు తరాల దేవదాసీల జీవితాల గురించి ఆయన ఈ పుస్తకంలో ఆవిష్కరించారు. శనివారం ఇక్కడి సాహిత్య అకాడమీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థకు కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్‌కౌశిక్ నుంచి పురస్కారాన్ని స్వీకరించారు.

నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-10)



దర్శనం

ఇంతకుముందు కంటే
ఎంతో దర్శనీయంగా అనిపిస్తున్నాడు సరయుకి
తనకు తల్లి హోదా కల్పించినాడు
తనకోసం ఉద్యోగం వదులుకున్నాడు
ఇంటిపట్టున ఉంటున్నాడు
గౌరవప్రదమైన పని చేసుకుంటున్నాడు
మగని గురించి మగువకు
ఇంతకంటే తృప్తినిచ్చే సంగతులు ఏముంటాయి...

చాలా రోజుల తర్వాత
ఆ రాత్రి ఎంతో
అందంగా, అపురూపంగా కరిగిపోయింది
మంచి - చెడు అవరోధాలన్నీ
తొలగిపోయి
ఆనందమంతా అమృతమై
వాళ్ల శరీరాలను, మనసులను
సంతోష తరంగితం చేసినాయి.

సమాజం కేన్వాసు మీద
కన్నుల పండుగ చేసే దృశ్యాలను చిత్రించుకున్నారు
సరయు కడుపు పొలంలో
దివ్యమైన పంటను పండించుకున్నారు
ఎడబాటు నదినీదుకొని
ఎప్పటికీ విడిపోని తీరంలో కలుసుకున్నారు
ఆరాధనా నేత్రులై
పులకిత గాత్రులై
క్షణాలన్నీ పోగేసుకొని
ప్రేమామృతాన్ని
దోసిళ్ళకొద్దీ జుర్రుకున్నారు
ఆ రాత్రి తెల్లవారకుంటే బాగుండుననుకున్నారు
పసిదాని కదలికను కూడా
తొలిసారి ముద్దుగా విసుక్కున్నారు.

జీవితం అంత అందంగా ఉంటుందన్న స్పృహ
అప్పుడే అనుభూతించినారు
భవిష్యత్తు గురించిన
ఆశా సౌధాలను గుసగుసల పునాదుల మీద
నిర్మించుకున్నారు
తమను మించిన అదృష్టవంతులు లేరని
ఒకరితో ఒకరు చెప్పుకున్నారు.

మరుసటి ఉదయం
పని కోసం వెళుతున్న పెనిమిటిని
అడ్డుకోవాలన్న ఆలోచనను
బలవంతంగా నిగ్రహించుకున్నది ఆమె
అయినా
బిడ్డతో సహా అతనికి
వీడ్కోలు పలికింది
కను కొలుకుల్లో తారాటలాడిన నీటి బొట్ల సాక్షిగా
'దేవుడా! నా దర్శనాన్ని సల్లగ సూడు! అతనెప్పుడూ సల్లగుండాలె!'
అని గుండెనిండా కోరుకున్నది!.
దేవుడు ఆమె మొర విని ఉంటాడా!?

-దోరవేటి
సెల్:9866251679

పుస్తక సమీక్ష

కవితల ఖజానా.. దాసరి మోహన్ "అల్మార"

దాసరి మోహన్ వెలువరించిన రెండవ కవితా సంపుటి "అల్మార",. ఈ అల్మార అమ్మది. ఆమె మధుర జ్ఞాపకాలగది. పుట్టింటి వారిచ్చిన ఈ అపురూప అల్మారతో అమ్మది విడదీయరాని బంధం. ఆ ఇంట్లో "అమ్మదంటూ ఒకటుంది అంటే.. పుట్టింటి అల్మారా ఒక్కటే" కానీ యిప్పుడది ఖాళీగా వుంది. "పసిడి ఎప్పుడూ తాకట్టులోనే.." నిజమే.. తన వారికి ఏ సమస్య వచ్చినా నవనీతంలా కరిగిపోయే మనసు, తరిగిపోతున్న తన పసిడి గురించి పట్టించుకోదు.

"అమ్మ అమాయకం కాకపోతే
గిల్ట్ నగలకు కూడా తాళం ఎందుకో
బహుశా జ్ఞాపకాల్ని దోచుకెళ్తారని భయం
పట్టుకుందేమో.."

అమ్మ ఎంత అమాయకురాలు?

"అమ్మ బతుకుతుంది
అల్మారా ఆసరాతోనే
బొట్టు పెట్టెలో
కన్నీటి బొట్లను దాచుకుంటూ.."

అమ్మలందరూ ఒకటే.. ఎవరి అమ్మ అయినా యింతే!

"అమ్మకు Privacy కావాలి
తనతో తాను మాట్లాడుకోవడానికి
తనివి తీరా ఏడవడానికి" అంటాడు మరో కవితలో. యిలా **'అమ్మ'** వస్తువుగా చాలా కవితలే అల్లాడు. **"అమ్మ అబద్ధం చెప్పింది"** మరో అద్భుత కవిత. కుటుంబ అవసరాల కోసం తాను పస్తులుండి, తన ఆభరణాలు అమ్మి, యిలా ప్రతి సందర్భంలో ఏవో సాకులతో అబద్ధం చెప్తు కాలం వెళ్ళదీసింది. చివరకు **"నాన్న కలలో వచ్చి రమ్మన్నాడు" అని అబద్ధం చెప్పింది. "అమ్మ అబద్ధాలన్నీ త్యాగాల తోరణాలే/ తల్లి గాయాలన్నీ కుటుంబ గౌరవాన్ని నిలిపేందుకే"** అంటు నిజాన్ని తేల్చేస్తాడు మోహన్.

దాసరి మోహన్ కేవలం అమ్మ పక్షపాతి కాదు. నాన్నంటే కూడా అమితమైన ప్రేమ.

"అమ్మకేం తనివితీరా ఏడ్చేసి అల్లగయితది
నాన్నదే మౌనశోకం.. గుండెలోనే పేరుకుని
కబురు చేయకుండా కుప్ప కూల్చుతుంది"

కుటుంబ అభివృద్ధి కోసం నాన్నపడే తపనను దగ్గరనుండి నిశితంగా గమనించినవాడే యిటు వంటి పంక్తులను సృజించగలడు.

"మాకు ముద్ద కోసం.. నాన్న పాదాలు
ఎన్ని ముళ్ళను ముద్దాడాయో..

నాన్న కష్టాల పుటలు.. భవిష్యత్ తరాల బాటలు
నాన్న నడిచిన దారి అంతా నాకు పాఠ్యాంశం జీవితమంతా.."

అమ్మా, నాన్నలకు అక్ష రార్చన గావించిన సంస్కార వంతుడు కవి దాసరి మోహన్.

ఇది వరలో 'దండెం' కవితా సం పుటితో కవన లోకంలోకి ప్రవేశించిన ఈకవికి కవిత్వమంటే ప్రత్యేకమైన అవగాహన వుంది. 'అల్మార' సంపుటికి అమ్మంగి వేణుగోపాల్, వఝుల శివకుమార్ గారలు చక్కటి పీఠికల్ని అందించారు. అయినప్పటికీ..

"మేఘం చినుకులు రాల్చిపోతుంది
మొలకెత్తడం విత్తనం బాధ్యతే
ముందు మాట (కొంత) మొహమాటానికే
మెప్పించడం కవి (కర్తవ్యం) కవిత్వమే"

అంటున్నాడు మోహన్. ఇది అక్షర సత్యం.

పెప్సొడెంట్ పేస్ట్, పామొలివ్ షేవింగ్ క్రీమ్, ఎల్ జీ ఓవెన్, సామ్‌సంగ్ హెూమ్ థియేటర్, చైనాఫోన్లు, కొరియన్ కియాకార్లు, సబ్బు.. శాంపేన్ యిలా ఏది చూసినా మన ఇళ్ళల్లో విదేశీ వస్తువుల వాసనే..

"మన సరుకులు లేవు
మన సంస్కృతీ లేదు
నా ఇంటిలో.. నా దేశం కనబడుటలేదు.."

"మేకిన్ ఇండియా" అనేది కేవలం నినాదంలాగే మిగిలిపో యిందని కవి ఆవేదన.

మనిషి చనిపోతే ఏం చేస్తాం? శవాన్ని కట్టెల మధ్య కాల్చేస్తాం. శవం కాలిపోయింది కాని ఆ మనిషి ఇగో కాలలేదు అంటాడు ఓ కవితలో. కారణం?

కట్టెల మీద కిర్సనాయిలు చల్లారట. నెయ్యికి బదులు. సంతాప సభ, ఊరేగింపు ఆర్భాటాలు లేకుండానే శవాన్ని తీసి పారేశారట. గజ మాలకు బదులు అరమూర దండతో సరిపెట్టారట. పదో రోజు కల్లా వారసులు పంపకాలు పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణం కట్టారట. చితా భస్మాన్ని కాళేశ్వరంలో కలుపు తున్నారేంటి.. కాశీలో గదా కలపాల్సింది అంటు గునుగుతున్నాడట.

"దేహమంతా బూడిద అయ్యింది
ఇగో మాత్రం కాలలేదు" అంటు ముక్తాయిస్తాడు కవి.

శవానికి మాటలొస్తే నిజంగా యిలాగే పలవరిస్తాడేమో అనిపిస్తుం ది. ఊహ తమాషాగా వుంది కదూ?

తలదిండు, సందుగ, బాల్యం, దడి, గుట్ట, యిలా అనేక వస్తువులు కవితలై అలరిస్తాయి. కవిత్వం నిండా జీవిత సత్యాలు కోకొల్లలు...

'అంకాలజీ' కవిత చదివిం తర్వాత గుండె చెమ్మగిల్లక మానదు. భయంకరమైన క్యాన్సర్ వ్యాధికి బాధాక రమైన 'కీమోథెరపీ' 'రేడియోషన్' ట్రీట్‌మెంట్ అనివార్యం.

"కీమోథెరపి కొలిమి
దేహమిప్పుడు ఆకులు రాలుతున్న వృక్షం"

చీడ పట్టిన ఒక ఆకును రాల్చే ప్రయత్నంలో మరికొన్ని వచ్చటి ఆకులు, కొమ్మలు రాలిపోవచ్చు. రోగగ్రస్థమైన అవయవాన్ని కాలుస్తుం టే మరికొన్ని ప్రక్కన అవయవాలు కూడా కాలిపోవచ్చు. Side Effect అంటే యిదే.. అందుకే దేహమిప్పుడు ఆకులు రాల్చే వృక్షమంటున్నడు కవి.

"రౌండ్ కొచ్చిన డాక్టర్
రేడియేషన్ రాశాడు మళ్ళీ
బతికుండగానే కాలుస్తున్నారు
కాటికి పంపినా బాగుండు
కాకులైనా ఒక పూట తృప్తి పడేవి" ఎంతటి శారీరక, మానసిక క్షోభ అనుభవిస్తేగానీ యిలాంటి వైరాగ్యం పుట్టుక రాదు. యిది ఊహ కాదు. స్వానుభవమో.. పరాయి అనుభవ మో.. మనసుని పిండేస్తే రాలిపడే వాక్యాలు. శరీరం ఎముకల గూడులా మారినా

"ఇప్పుడు మళ్ళీ చిగురించాలని వుంది
నాలాంటి నలుగురిలో.. విశ్వా సం నింపుకుంటూ" అంటు ఆశావహ దృక్పథంతో కవితను ముగించటం బాగుంది.

రెండవ ప్రయత్నంలోనే చిక్కని పరిణత కవిత్వం అందించారు దాసరి మోహన్. కవిత్వాన్ని కవిత్వంలా రాయగల అతికొద్ది ప్రతిభావంతుల్లో దాసరి మోహన్ ఒకడని నిస్సందేహం గా చెప్పవచ్చు.

ప్రతులకు: దాసరి మోహన్
ఇ.నెం.9-110-50/1
గాయత్రీనగర్, బోడుప్పల్
మేడ్చల్ జిల్లా- 500 092.
సెల్: 9985309080

- రమణ వెలమకన్ని
సెల్: 9866015040

డా॥ పత్తిపాక మోహన్, అన్నవరం శ్రీనివాస్‌లకు 'స్ఫూర్తి పురస్కారం' ప్రదానం చేస్తున్న రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్, మధుకర్ వైద్యుల, బైస దేవదాసు, డా॥ నాళేశ్వరం శంకరం, దైవజ్ఞశర్మ, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, కందుకూరి శ్రీరాములు, మౌనశ్రీ మల్లిక్ తదితరులు.

సభలో ప్రసంగిస్తున్న రాగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్.

సమాజాన్ని మార్చే శక్తి కవులకు, కళాకారులకే వుంది- కోరుకంటి చందర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కవులు,కళాకారులకు పెద్దపేట వేశారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. వసుంధర విజ్ఞాన వికాస్ మండలి సామాజిక సాంస్కృతిక చైతన్య వేదిక30వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోరుకంటి చందర్ జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కవులు, కళాకారుల పాత్ర చాలా కీలకమన్నారు.సమాజాన్ని మార్చే శక్తి కవులు, కళాకారులకు మాత్రమే ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు దురలవాట్లకు బానిసలై ఎన్నో ఆకృత్యాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి రోజు ఏదో ఒక కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధుకర్ వైద్యుల గత 30 సంవత్సరాలుగా వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో అనేక విలక్షణమైన కార్యక్రమాలను చేపడుతూ కవులు, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వామపక్షభావాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొని ప్రజలను చైతన్యం చేశారని, నేడు జర్నలిస్టుగానే కాకుండా రచయితగా అనేక పుస్తకాలను రచించి సమాజాన్ని చైతన్య పరుస్తున్నారని తెలిపారు. అనంతరం మధుకర్ వైద్యుల రచించిన వలపోత,బొగ్గుపూలు, నువద్ది పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన రెండు తెలుగు రాష్ట్రాల సేవామూర్తులకు స్ఫూర్తి పురస్కారాలతోపాటు, కవితా పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన బాల,బాలికలకు బాల పురస్కారాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు మధుర్ వైద్యుల సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయిత సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, కాళోజి పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, బాల సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పత్తిపాక మోహన్, నేటి నిజం పత్రికా సంపాదకుడు బైసా దేవదాస్, ప్రముఖ రచయిత శ్రీధర్, సినీగేయరచయిత మౌనశ్రీ మల్లిక్, సంస్థ అధ్యక్షుడు చదువు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి శంకర్, ప్రధాన కార్యదర్శి గుడికందుల భూమయ్య, కన్వీనర్ సమలత, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

వసుంధర విజ్ఞాన వికాస మండలి అధ్యక్షులు మధుకర్ వైద్యుల దంపతులను సత్కరిస్తున్న అతిథులు.

రసమయి మనస్వి 'రాము'

రాముకు 'మాతృభాషా సేవా శిరోమణి' అవార్డు

డా॥ఎం.కె.రాము జన్మదినోత్సవం సందర్భంగా సత్కరిస్తున్న ఆచార్య టీ. గౌరీశంకర్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, డా॥ పాలకుర్తి మధుసూధన్‌రావు, బైస దేవదాసు, పి. విజయబాబు, వంశీ రామరాజు, 'శిఖరం' కృష్ణ, నరసింహప్ప, పండిట్ అంజుబాబు, డి. సురేశ్‌కుమార్, ఆచార్య శరత్ జోత్స్నారాణి.

పలుకులలో సాత్వికత కవితలలో సరళిత ధవళ వస్త్ర ధారణతో సత్వగుణ ప్రతీకగా కనిపించే కోదండరాము వాడుకలో ఎం.కె.రాము.

ఆయన అష్టపదుల జన్మదినోత్సవం ఇటీవల శ్రీ త్యాగరాయ గానసభ, వంశీ ఇంటర్నేషనల్, శిఖరం కళా నిలయం తదితర జంట నగరాల సాంస్కృతిక సంస్థల నిర్వహణలో జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం రాము తెలుగు సాహితీసేవా కృషికి గుర్తింపుగా 'మాతృభాషా సేవా శిరోమణి అవార్డు'తో చైర్మన్ పి. విజయబాబు సత్కరించడం విశేషం. నాటి సభలో పాల్గొన్న ప్రముఖులు తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా॥ సముదాల వేణుగోపాలచారి మాట్లాడుతూ రాము కవిగా రసమయి సాంస్కృతిక సంస్థ నిర్వాహకునిగా జంట నగరాలలో కళాకారులను సాహితీ వేత్తలను ప్రోత్సహించి ఆధరిస్తున్న విశేషాలను వివరించారు. ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య తిరుమల శ్రీనివాసాచార్యులు తమ శుభాభినందనంతో రాము సాహితీ సాంస్కృతిక రంగాలలో చేస్తున్న విశేష కృషికి కేంద్రం పద్మ పురస్కారంతో గుర్తించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు తమ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్షాన అధికార భాషా సంఘం చైర్మన్ తెలంగాణ రాష్ట్రం పక్షాన జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాల్గొనడం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి చేస్తున్న సత్కారంగా అభివర్ణించారు. రాము దేశం పట్ల ఉన్న అభిమానాన్ని గొప్పగా రాసిన కవితని బైస దేవదాసు చదివి వినిపించారు.

సాహితీవేత్త ఆచార్య టీ. గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన జన్మదినోత్సవ కార్యక్రమంలో వంశీ ఇంటర్నేషనల్ నిర్వాహకుడు వంశీ రామరాజు మాట్లాడుతూ వంశీ సంస్థలకు మార్గదర్శనం చేసిన సంస్థ రసమయి అని రాము మార్గంలో మా సంస్థను 50 ఏండ్లుగా నిర్వహిసున్నామని రాము కార్యక్రమాల రూపకల్పనలో విజ్ఞుడని కొనియాడారు.

కవయిత్రి డా॥ శరత్‌జోత్స్నా రాణి, కథక్ నాట్యగురువు అంజిబాబు, తదితరులు రాము వ్యక్తిత్వం సాహితీ సేద్యంపై తమ తమ మాటల్లో ఆవిష్కరించారు.

డా॥ రాము 80వ పదిలోజరిగిన ఈ సత్కార వేడుకల్లో పద్మపురస్కారం గురించి ప్రస్థావన వచ్చింది. 50 ఏండ్ల పూర్వం రసమయి సాహితీ సంస్థలను స్తాపించి ఎందరో కవుల గ్రంథాల ఆవిష్కరణ సంగీత నృత్య కళాకారులకు వేదిక కల్పించిన రాము స్వయంగా కవి. వేయికి పైగా లలిత గీతాలను వివరించారు. ఆయన గీతాలు ప్రఖ్యాత సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు స్వర రచన చేయడం వలు గీతాలు ఆకాశ వాణిలో ప్రసారం కావడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

రాము పేరు ముందు డాక్టర్ కొనితెచ్చుకున్న డిగ్రీ కాదు. రామును తన మానస పుత్రునిగా సంభావించిన ప్రఖ్యాత కవి డా॥ సి. నారాయణరెడ్డి లలిత గీతాలపై పరిశోదన చేసి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. రసమయి సంస్థ నిర్వాహకునిగా 50 ఏండ్లకు పైగా సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో విశేషాలు ప్రత్యేకతలు ఆ సంస్థకే సొంతం.

నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ ఎన్టీ రామారావు, రసమయి కార్యక్రమాలకు 25 సార్లు రావడం మరి ఏ సంస్థకు దక్కని గౌరవం. మేడసారి మోహన్‌తో అసాధారణ అవధానం 100 రోజుల పాటు తెలుగు లలిత కళా తోరణంలో నిర్వహించి తెలుగు సాహితీ లోకాన్ని అబ్బుర పరిచారు.

ఢిల్లీలోను రసమయి కార్యక్రమాల్లో నాటి ప్రధానులు పి.వి.నరసింహారావు, వాజ్‌పేయి, రాష్ట్రపతులు శంకర దయాళ్‌శర్మ, అబ్దుల్‌కలాం పాల్గొని ఆ సంస్థ ఖ్యాతిని ఇనుమడింప చేసారు.

డా॥సినారె సతీమణి పేరిట సుశీల నారాయణరెడ్డి పురస్కారం నెలకొల్పి వారి కుటుంబ సభ్యులతో 48 ఏండ్లుగా అవార్డు ప్రదానోత్సవం నిరాటకంగా ప్రతి సంవత్సరం జరుపుతున్నారు. రాము వేదిక కల్పించి ప్రొత్సహించిన వారిలో నేడు సంగీత రంగంలో ఖ్యాతి గడించిన రామాచారి ఒకరు. రాము గీతాలు ఎన్నో రామాచారి తన గళంలో ఆలపించి మరింత పన్నె తెచ్చారు.

డా॥ఎం.కె.రాము జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన "మాతృభాష సేవా శిరోమణి అవార్డు"ను ప్రదానం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి, బైస దేవదాసు, డా॥ పాలకుర్తి మధుసూధనరావు, 'శిఖరం' కృష్ణ, వంశీరామరాజు, పండిట్ అంజిబాబు, డి. సురేశ్‌కుమార్,ఆచార్య శరత్ జోత్స్నారాణి, ఆచార్య టీ. గౌరీశంకర్.

డా॥ ఎం.కె.రామును సత్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి వేణుగొపాలచారి, వంశీ రామరాజు, నృత్యకారులు

సభలో ప్రసంగిస్తున్న డా॥ఎం.కె.రాము.

సంగీత దర్శకులు కె. రామాచారి ఆధ్వర్యంలో లలిత గీతాలు ఆలపిస్తున్న గాయని గాయకులు.

మార్చి 9న నెల్లూరులోని టౌన్‌హాలులో సింహపురి సంస్కృతి సమాఖ్య ఆధ్వర్యంలో రసమయి అధ్యక్షులు ప్రముఖ కవి, లలిత గీత రచయిత డా॥ ఎం.కె. రాముకు స్వర్ణ కంకణ బహూకరణతో సత్కరిస్తున్న పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, డా॥ మేడసాని మోహన్, సినీ హీరో డా॥ సుమన్ తల్వార్, యం.రాజకిషోర్, వంటేరు వేణుగోపాలరెడ్డి, ఆర్. కూర్మనాథ్, ఈద శ్యామ్యుల్ రెడ్డి, ఏ. మాలోలా తదితరులు.

బాల భవన్ సంచాలకుడిగా డా॥ రాము పబ్లిక్ గార్డెన్స్‌లో ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంను ఉన్నత స్థాయి కళా మందిరంగా తీర్చిదిద్దడంలో కృత కృత్యులైనారు.

సంగీత నృత్య నాటక ఇతర విభాగాలలో శిక్షకులను ఏర్పర్చి బాలల ఆసక్తికి తగినట్టుగా ప్రోత్సహించి జాతీయ స్థాయిలో వారు బాలశ్రీ, బాలరత్న, పురస్కారాలు అందుకునేలా కృషిచేసి మంచి పాలనా దక్షుడని పేరు తెచ్చుకున్నారు. నాడు బాల భవన్ వేసవి వచ్చిందంటే బాలలతో కళకళలాడేది. కవిగా సాంస్కృతిక సంస్థల నిర్వాహకుడిగా పాలనా దక్షునిగా డా॥రాము సాహితీ సాంస్కృతిక రంగాలలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఆయన సేవలు కృషి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలుగుర్తించాలని ప్రముఖులు ఆకాంక్షించడం సముచితమే. డా॥ రాము మనిషిని ఆదర్శంగా భావించి రాసిన గీతాన్ని ఆయనకే అన్వయిస్తూ ఆయన జన్మదిన సందర్భంగా **"వందనం చేయనా.. హరి చందనం పూయనా.. అభినందనలు అందించనా.. ఓ మనిషీ. మంచి మనిషి నీ మాటలో మనసు పరవశించని, నీ చేతలో మానవతా రవళించని.."**

– రాయప్రోలు వేంకట రమణ

సింహాసనం సామాన్యునిది

మభ్యపెట్టే మాటలు కోటలు దాటవు .
మాయచేసే మాటలు బాటలు వేయవు
చెబుతున్నది చేస్తున్నది
పొంతన లేదని చింతన.
విలువలు కనుమరుగైతే
నమ్మకాలు తెరమరుగైతే
ఊరుకోం
నోరు మూసుకోం
ఆలోచిస్తూనే ప్రణాళికలు రచిస్తూనే కోపావేషం.
వామపక్షమో ప్రజాపక్షమో
జాతీయస్ఫూర్తి రగిలిస్తు పయనం
తరతరాలుగా బడాయి మాది
జన్మతః హక్కైన లడాయి మాది
నిర్విరామంగా శ్రమిస్తాం
రాత్రిపగల్ పోరాడ్తం
కచ్చితత్వం ప్రదర్శించి ప్రగతిశీల
వారసులమవుతాం
వానరులను తరిమేస్తం.
నొక్కి వక్కాణిస్తున్నం, రేపు మాది
బల్లగుద్ది అంటున్నం, రేపు మాది
దప్పుకొట్టి చాటిస్తున్నం, రేపు మాది.
చిన్నాభిన్నమైన ఆర్థికవ్యవస్థలో
తిరుగుబాటై దిద్దుబాటై
ఎగరేసిన పతాకం ఆత్మగౌరవ పతాకం
ఆశల ఆకాంక్షల పతాకం
కర్షకుని చెమటతో కొలిచిన పతాకం
కార్మికుని రక్తంతో మలిచిన పతాకం
కోట్లాది అభిమానుల ప్రాణపదంగా
ఆరాధించే పతాకం.
ది(హ)వాల రాజకీయాలు వద్దు
ధనం వుందని ప్రలోభమా?
బలం వుందని ప్రతాపమా?
కపటం ఎన్నాళ్ళు,నాటకం ఎన్నేళ్ళు.
మాశక్తులు మాయుక్తులు
లోపించని శ్రద్ధాసక్తులు
అదుపుతప్పిన విధానాన్ని ప్రశ్నిస్తం
కళతప్పిన క్రమాన్ని ఖండిస్తం.
కలసివచ్చే మిత్రులతో శకారంభం
కొత్త భాగస్వామ్యంతో శుభారంభం
మా మౌనాన్ని మాటగా మల్చొద్దు
మా మృధుత్వాన్ని కాఠిన్యంగా మార్చొద్దు
వొట్టి మాటలు చెల్లు
ఎక్కుపెట్టు విల్లు
అందలం అందరిది
సింహాసనం సామాన్యునిది

–కోటం చంద్రశేఖర్ 9492043348

అమృతమైనది ప్రేమ

హృదయాల సప్తస్వరలో అమూల్యమైనది
సువిశాల ప్రపంచంలో అమృతమైనది
ఆత్మీయుల మధ్య అనురాగం
అనుభవాల మధ్య కమ్మని భావం.

కావ్యాల అల్లికతో పెన వేసుకునేది
రాగాల పల్లకిలో ప్రయాణం చేసేది
సూర్య చంద్రుని నడుమ ఊసులాడేది
ఆణిముత్య అక్షరాలతో లిఖించదగినది.
చిరునవ్వులతో పలకరించునది
సుఖ సంతోషములకు నిలయమగునది
నీకు నాకు మనము అనే లేకుండా.. !
ప్రతి ఒక్కరిలో అంకురమై ఎదిగి ఒదిగేది.

నిన్ను నిన్నుగా ప్రేమించేది
కలకలం చిరస్థాయిగా నిలిచివుండేది
ఇరు మనసులను కలిపే దారం
ప్రతి క్షణం తలిచే ప్రేమతరంగం

–డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

నీడ

ఇంటిలో డబ్బు
ఒంటిలో జబ్బు
మేనులో గబ్బు
శుభ్రతకు సబ్బు.

మాటల్లో మేటి
లేరెవరు పోటి
రారెవరు సాటి
గర్వపడే బోటి

ఆమె కన్యాకుమారి
నటనల మయూరి
మిడిసిపడు ఒయారి
పడెను కాలుజారి

పొగరును వదులు
కుదురుగ మెదులు
వదురును వొదులు
నయమున కదులు

మనిషికి మనుగడ
జదముకు విరుగడ
పడకకు తలగడ
పడుచుకు తోడు నీడ.

–నెమలికొండ నాగేశ్వర్ రావు
8688553470

స్నేహబంధం..!!

అరేయ్.. ఒరేయ్..
అనే అందమైన పిలుపుల మధ్య
బంధుత్వం..!!

ఆనందాలనే కాదు
బాధలను కూడా పంచుకునే
బాంధవ్యం ..!!

ఎప్పుడు ఎక్కడ
ఎలా కలుస్తుందో తెలియనే
తెలియని బంధం..!!

విడిపడని ముడిలా
జీవితాలను పెనవేసి కలిపే
సంబంధం..!!

జన్మనిచ్చిన
అమ్మనాన్నను సైతం
మరిపించగల అనుబంధం..!!

ఆజన్మాంతం
ఆనందాలతో అజరామరముగా
నిలిపే బంధనం..!!

ఆ దైవం సైతం
దివిని వదిలి నేలపైకి దిగివచ్చేలా
చేసిన బంధం..!!

నిత్య నూతన ప్రపంచానికిది
తెరిచిన ద్వారబంధం..
స్నేహబంధం..!!

–పేరిశెట్టిబాబు
9247170800

ఆలోచించు

పచ్చి ఆకుల మాటున తొంగిచూసే చల్లని వెన్నెల
తన మనసు ప్రశ్నించు కానీ
అనుమానించకు మాటలతూటాలతో
బతికున్న శవాన్ని చేయకు.

పౌరుషంగా మాట్లాడను
పరుషంగా మాట్లాడడం రానిబేల
మనసులో కాస్త చోటిస్తే
మమకారపు జల్లులు కురిపించి తరిస్తుంది.

ప్రకృతి సోయగాలకు పరిమళ మద్ది
అల్లిబిల్లి వయ్యారాల చిరుగాలి తను
జాగ్రత్తలు చెప్పు కానీ జడపదార్థం చేయకు
ఆత్మాభిమానం దెబ్బతీసేలా దెబ్బలాడకు.

లోటు పాట్లు అర్థమయ్యేలా చెప్పు
లోపాలుగా చిత్రించి భూతద్దంలో చూడకు
ధైర్యాన్ని దహింప చేసి మూడులా మిగల్చకు

కల్మషం లేని మనసులో చోటు ఇవ్వు
అమ్మలా ప్రేమించి అక్కున చేర్చుకుంటుంది
అర్థం చేసుకోలేని శిలగా మనసును మార్చుకోకు
మరుభూమిలా ప్రేమను మార్చుకోకు

అనుమానపు గుడ్డితనంతో
అద్దం లాంటి మనసును ముక్కలు చేయకు
జీవితాన్ని వ్యర్థంగా మట్టిలో కలిపేయకు.

–సి. హేమలత
9666779103

మహిళా సాధికారతే!

విశాలమైన మహీ తలానికి అస్తమయంలేని సౌరకళ "మహిళ"!
ఆధునికి మహిళ సామాజిక దురన్యాయాలపై యుద్ధకాహళ
పనివేగంలో రాఫెల్ విమానం.
కంప్యూటర్ల అధఃకరించే గణనశక్తి
అంతరిక్షంలో నక్షత్రాలతోట్లో
పరిశోధనలపూలు పూయించే "శాస్త్రవేత్త"
అంతర్జాతీయ క్షేత్రాలలో పసిడి పతకాల పంటలు పండించే
"క్రీడా కర్షకురాలు"?
నేటినారి, ధైర్యమనేవింటికి, పరాక్రమమనేనారి బిగించి
వైరివర్గంపై అగ్ని బాణాలు ప్రయోగిస్తుంది
సైన్యంలో "కల్చల్ హెూదా"తో
ఊయలలూపే చేతులతో అధికార దండాన్ని స్వీకరించి
మరణం చాప మీదనున్న మనిషికి ప్రాణంపోసే
"ప్రగతి శీలిని"
ఇదొక పార్శ్వమైతే, దీనికి సమాంతరంగా మరొక పార్శ్వం–
ఇంట–పురుషాహంకారపు క్రష్నింగ్ మిషన్లలో
నుజ్జవుతున్న అబలలు జీవన చిత్రపటాలు
బయట–కామోన్మాద "కాస్పోవరీ పక్షుల" ముక్కులకు
తునాతునకలవుతున్న లేత, తరుణ, వృద్ధ పత్రాలు
ఖండఖండాలైన శ్రద్ధావాకర్ శరీరాన్ని చూచి, ఉపఖండం
చుట్టూ ఉన్న సాగరాలు విషాద జలరాశులుగా రూపుదాల్చాయి!
మతోన్మాద అపరాధ రక్షణ వ్యవస్థలో, బిల్కిస్ బానో
సామూహిక అత్యాచార నిందితుల విడుదల,
సన్మానాల ఉదంతంలో నేరస్థుల శిక్షలన్నీ గాలికెగిరిన పేలపిండి
క్రీడారంగంలో కోచ్‌ల లైంగిక వేదింపులు, కాదంటే కెరీర్‌కు
ముగింపులు, క్రీకారిణుల హృదయాలకు దిగిన లోహపు మేకులు
గాంధారంలో నిషేధం మహిళలకు విద్యాగంధం
విజ్ఞాన జగతి అందిస్తోంది, తాలిబన్లకు అభిశంసన గ్రంథం!
ఆకాశంలో సగమైన, పురుషుని అర్ధ శరీరమైన మహిళా
జీవన రక్షణకు ప్రపంచ వ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిద్దాం!
ప్రతి దేశంలోనూ
మహిళా సాధికారతే పరిష్కార మార్గం!

–వి.ఎస్.వి.ప్రసాద్
సెల్:8106320576

'హరిత నానీలు'- బొమ్మ ఉమామహేశ్వర రెడ్డి

1997లో, డా॥ ఎన్. గోపి శీల్పీకరించిన నానీ ప్రక్రియలో ఇప్పటికీ 400 సంపుటాలు వెలువడడం అభినందనీయం. 'హరిత నానీలు' పతాక శీర్షికతో, బొమ్మ ఉమా మహేశ్వర రెడ్డి తొలి నానీల కవితా సంపుటి, వందకుపైగా నానీలతో కొలువు తీరింది. వ్యవసాయ క్షేత్రజ్ఞునిగా, ఉమామహేశ్వర రెడ్డి పండించిన ఈ హరిత నానీలలో పల్లె సొబగులు, మానవ సంబంధాలు, వర్తమాన స్థితిగతులు ప్రతిబింబింప చేసారు. నానీలు సులభంగా అర్థమయి, వ్యంగ్య ప్రధానంగా, ఆలోచింప చేయడం లేదా ఆనందింప చేయడం చురకలు అంటించగలిగితేనే కవి కృతకృత్యుడయినట్టు భావించాలి. బొమ్మ ఉమామహేశ్వర రెడ్డి, 'నానీల నాన్న ఆచార్య ఎన్. గోపి', ' చిన్నాన్న సోమేపల్లి వెంకట సుబ్బయ్య'తో వున్న ఆత్మీయత కారణంగా నానీల ఆత్మను పట్టుకున్నారు. హరిత నానీలని నామకరణం చేసి, లక్షణాలను పుణికి పుచ్చుకుని అర్థవంతమైన, పల్లెల నేపద్యంలోని రైతు ఆలోచనలను చిత్రీకరించారు. భావంతోపాటు, అంత్యప్రాసల పలుకు బడి ధ్వనింప చేయడంతో హరిత నానీలు, అక్షర పరిణతిలో పరిపక్వతతో, కవికి భాషపై పట్టు, భావాలలో ప్రజ్ఞతో మళ్ళీ మళ్ళీ ఆకట్టుకుంటున్నాయి.



"పొలం నాకు అమ్మ
ప్లాటు ప్లాటుగా
విడగొడుతుంటే
కన్నీటి చెమ్మ"
"రైతు వొంటిపై
చెమట చొక్క
నాగేటి చాలులో
నవ్వుతున్న మొక్క"
"గొడ్డు కోసం గడ్డివాయి
బిడ్డకోసం ధాన్యంగాదె",రైతు సమన్యాయం 'హరిత నానీలు' సంపుటిలో ఆమె వదనం– చంద్రబింబం ఆమె ఇల్లే ఒక– మేకప్ మందిరం మరి, ఉవ్వెత్తున లేచిన– కెరటమా– ఒడ్డుకు నువ్వు– వందనం చేయ్యాల్సిందే, కొక్కొరోకోతో– మేలుకొలుపు– పాపం– కసాయి కత్తితో తుది పిలుపు వంటి కవితా చిత్రణలతో ఉమా మహేశ్వర రెడ్డి నానీల వెలుగు ప్రస రింపచేసారు. అర్థశతాబ్ది వ్యవసాయం లో.ఫలసాయం, ప్రస్తుత నానీ కవితాక్షర వ్యాసంలో హరితకాంతి వన్నె పత్ర చిత్రాలు లిఖిస్తున్నారు.

ప్రతులకు:
బొమ్మ ఉమామహేశ్వర రెడ్డి
వేణుగోపాలస్వామి గుడి ఎదుట
ఆత్మకూరు
(మంగళతిరి మండలం)
గుంటూరు జిల్లా–522 503
(ఆం.ప్ర.)
సెల్: 90149 48336

–జయసూర్య
సెల్:9014948336

పుస్తక సమీక్ష

'దామరపల్లి' కవితలు- మానవతా పరిమళ సుమాలు

నూతన చట్టాలను ప్రతిఘటిస్తూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులలో చేపట్టిన ఉద్యమంలో నేలరాలిన రైతు అమరవీరులకు, అప్పులు తీర్చలేక ఊపిరి తీసుకుంటున్న అన్నదాతలకు కవి, రచయిత దామరపల్లి నర్సింహారెడ్డి 'మానవత్వం.. మనిషి తత్వం కవితా సంపుటి అంకితం యిచ్చారు. వివిధ సందర్భాలలో పత్రికలలో ప్రచురించబడిన 82 కవితలున్న, ఈ సంపుటిలో కష్టజీవుల వేదన, సామ్రాజ్యవాదంపై ధ్వజం, ప్రపంచీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేక, లోకల్ నుండి గ్లోబల్ దాకా మానవత్వం కనుమరుగవుతున్న వర్తమానంలో, మనిషి తత్వం ప్రగాఢ కవితా రూపాలలో ప్రతిధ్వనింపచేసారు. 'కరువు' తొలి కవితగా రైతు కూలీల పేద బ్రతుకుల శ్రమదోపిడీ వివరించే హృదయవేదన, శ్రామికవర్గ విప్లవమే శాశ్వత పరిష్కారమని, కమ్యూనిజంతోనే ప్రజారాజ్యం తథ్యమన్న 'అరుణాకాశంలో ఉజ్వల తార మార్క్స్' ఆశయ ఆశాజ్వాల రగిలించారు. సుప్రత్, సరబ్‌జీత్, నెల్సన్ మండేలా, పాలక వర్గాలకు కనువిప్పు కలిగించే విధంగా "దళారీ పాలకుల్లారా! మరణ మృదంగం వినపడదా?'' అంటూ ప్రశ్నిస్తారు , 'ఇదిగిదిగో తెలంగాణ' 'పాలమూరు కష్టజీవులం', 'తెలంగాణ ధృవతార', 'తెలంగాణను కరువు కమ్మింది, 'సింగరేణమ్మ! నీరుల వేణమ్మ', ' అమరుల కలగన్న తెలంగాణ', 'తాకట్టులో నా తెలంగాణ', నాడూ–నేడూ వివిధ చారిత్రక సందర్భాలలో కవితా రూపక స్పందనలు చోటు చేసుకొన్నాయి. దామరపల్లి నర్సింహారెడ్డి, చైతన్యవంతమైన పాత్రికేయునిగా ప్రతి కవితలో కష్టజీవుల వ్యథ, అమరవీరుల ఆత్మా ర్పణలు, జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ పోరాటాల పట్ల మానవ తావాదిగా ఈ సంపుటి నిండుగా ప్రతిఫలిస్తోంది. గోవులను కౌగిలించు కోవాలనే, గోమాతను ఆరాధించుకొనే వర్తమాన గోవధ నిషేధ ఉద్యమ స్వరూపం, దామరపల్లి నర్సింహారెడ్డిచ అనంతపురం సమీపంలో మాతృత్వా నికి నిలువెత్తు సాక్ష్యంగా లేగదూడ కోసం తూటాల దాడిలో మరణించిన ఆవు కథనంలో మానవతా మాతృత్వ సంఘటన ప్రతీకగా భిన్నంగా దర్శింపచేస్తారు. 'గోమాతను రక్షించుకుందాం' మరొక కవితలో, నోరులేని వ ం శా గ్ జీ వా ల న ం అంతరించిపోకుండా ఎందుకు రక్షించుకోవాలో, ఆవుపట్ల భిన్నమైన కొత్తదనాన్ని, నూతన దృక్పథాన్న ఆలోచింపచేస్తారు. సమాజ నడవడికలో దానవత్వం, కర్కశత్వం, అమానుషత్వం, ఏ రూపంలో, ఏ యుద్ధోన్మాదంలో, ఏ దైనందిన జీవన సంఘటనలలో 'మానవత్వాన్ని' కనను మరుగు చేసినా చలించి, చదువరుల హృదయాలను కదిలించే కవితలు రచించిన 'దామరపల్లి' అభినందనీయులు.



ప్రతులకు:
దామరపల్లి నర్సింహారెడ్డి
ఇ.నెం.1–11–190/1
ఇందిరానగర్ కాలనీ,
ప్రశ్శాంత్‌నగర్, జిల్లా సిద్దిపేట–502 103

–జయసూర్య
సెల్:9014948336
9394775088

అద్భుత గణిత అధ్యాపకుడు డా॥ సమ్మారెడ్డి

బుద్ధిజీవులు

గురువులు రెండు రకాలు. కొందరు పుట్టుకతో గురువులు. కొందరు సాధనా గురువులు. పుట్టు గురువుల బోధన పూవుకు తావిలా, కనకానికి కాంతిలా ఉంటుంది. పూర్వజన్మసుకృతంగానో, విధి సంకల్పంగానో వారు పుడుతారు. వేదవ్యాసునిలా, శంకర భగవత్పాదులా, పోతనలా, రాధాకృష్ణన్‌లా, సి.వి.రామన్‌లా. వారి జీవిత కాలంలో విధి సంకల్పంతో వారికి నిర్దేశితమైన పనిని పూర్తి చేసి వెళుతారు. ఆధునిక కాలంలో అలాంటి అత్యుత్తమ గురువు గణితశాస్త్రోపన్యాసకుడు డా॥ సమ్మారెడ్డి గారు.

వరంగల్ హనుమకొండలోని కుమారపల్లిలో సమ్మారెడ్డి సారు 09-07-1943న జన్మించాడు. తండ్రి పొన్నాల నరసింహారెడ్డి తల్లి లక్ష్మీబాయి. వారి ప్రాథమిక విద్యాభ్యాసం హన్మకొండలోని మర్కజీ హైస్కూల్లో, ఉన్నత విద్యాభ్యాసం లష్కర్ బజారు హైస్కూల్లో సాగింది. హెచ్.ఎస్.సి.; పి.యు.సి.లల్లో ప్రథమ శ్రేణులల్లో ఉత్తీర్ణుడయ్యాడు. 1965లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి బి.ఎస్సీలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై 1967లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బి.ఇడి.,లో ప్రతమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఉత్తమ విద్యాబోధకులైన శ్రీ పర్మాజీ, శ్రీధరస్వాములకు అభిమాన శిష్యుడయ్యాడు. సమ్మారెడ్డి గారు మొట్టమొదటగా 19-07-1967లో వరంగల్ మహబూబియా హైస్కూల్లో సైన్స్ టీచర్‌గా చేరాడు. అప్పట్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బజారు హన్మంతరావు గారు. ఆయన అత్యంత క్రమశిక్షణాశీలి. అంతటి క్రమశిక్షణాయుతుడైన ప్రధానోపాధ్యాయుణ్ణి తన నిబద్ధమైన జీవనవిధానంతో, విజ్ఞానదాయకమైన బోధనావిధానంతో మెప్పించాడు సమ్మారెడ్డి సారు. వయసులో చిన్నవాడైనా, విజ్ఞానాత్మకమైన తన ప్రత్యేక సమ్మోహనాత్మక బోధనాశైలితో అచిరకాలంలోనే ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు గడించాడు.

సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ॥శే॥ గౌరవనీయ శ్రీ పి.వి. నరసింహారావు గారు మహామేధావి. విద్యారంగ విధాన దార్శనికుడు. వేదకాలం నాటి విద్యావిధానానికి ప్రతీకగా శాంతినికేతనం వంటి దానికి సంకేతంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిమణులను వెలికితీసి సానపట్టి విద్యాసంపన్నతతో సమాజానికి ఉత్తమ సేవలందించే వ్యక్తులను తయారుచేయాలనే ఉద్దేశ్యంతో గురుకుల విద్యాలయాల స్థాపనకు ఆలోచన చేశారు. గురుకుల పాఠశాలకు కావలసిన స్థల సేకరణకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను తెలుసుకున్న గాంధీజీ జీవన విధాన ప్రవర్తకుడు, భూదానోద్యమ మరియు సర్వోదయ సంస్థ నాయకుడు ముఖ్యమంత్రి మిత్రుడు కీ॥శే॥ గౌరవనీయులు శ్రీ మద్ది నారాయణరెడ్డిగారు చౌటుప్పల్‌కు 12 కి.మీ. దూరంలో ఉన్న తన స్వగ్రామం సర్వేల్‌లో తన స్వంత కుటీర పరిశ్రమకు సంబంధించిన భవనాలతోపాటు 44 ఎకరాల భూమిని గురుకుల పాఠశాల స్థాపనకు దానం చేశారు. కీ॥శే॥ గౌరవనీయ శ్రీ మద్ది నారాయణరెడ్డి మహనీయుని ఉదాత్త ఉదార దాతృత్వం కారణంగా దేశంలోని మొట్టమొదటి ప్రభుత్వ గురుకుల పాఠశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23-11-1971 నాడు తెలంగాణ ప్రాంతలో సర్వేల్‌లో ప్రారంభమయ్యింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రాంతానికి గుంటూరులోని తాడికొండలో, రాయలసీమకు అనంతపురంలోని కొడిగెనహళ్లిలో 1972-73 విద్యాసంవత్సరం నుంచి గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. స్వర్గీయ శ్రీ పి.వి. నరసింహారావు గారి సంకల్ప ముహూర్త బలమెట్టిదో గానీ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ర్యాంకుల్లో రికార్డుల మ్రోతలు మోగిస్తూ ఐ.ఏ.ఎస్; ఐ.పి.ఎస్; ఐ.ఆర్.ఎస్ సర్వీసుల్లోనూ వైద్య, సాంకేతిక శాస్త్ర రంగాల్లోనూ, ప్రభుత్వ పాలనా రంగాల్లోనూ ఆరితేరి దేశవిదేశాల్లో ఉత్తమ వృత్తి నిర్వాహకులుగా ప్రశంసల నందుకున్నారు. రాష్ట్ర గురుకుల విజయాల స్ఫూర్తితోనే శ్రీ పి.వి. నరసింహారావుగారు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులుగా ఉన్నప్పుడు నవోదయ విద్యాలయాలకు అంకురార్పణ గావించారు. ఈ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి ప్రాతిపదిక మెరిట్ ఆధారంగా జరిగేది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులను తాలూకాస్థాయిలో మెరిట్ ప్రాతిపదికన ఎన్నిక చేసి అలా తాలూకాస్థాయిలో ఎన్నికైన విద్యార్థులను జిల్లాస్థాయిలో పడబోసి జిల్లాకు ముగ్గురు లేదా నలుగురు విద్యార్థులను వాళ్ళ తరగతుల స్థాయిన బట్టి 6వ తరగతిలోకి, ఎనిమిదవ తరగతిలోకి ప్రవేశం కల్పించేవారు. అటువంటి మెరికల్లాంటి విద్యార్థులకు మణుల్లాంటి ఉపాధ్యాయులను ఎంపిక చేసి తీసుకువచ్చేవారు.

సర్వేల్ గురుకుల విద్యాలయంలో పనిచేసే అవకాశం గణిత, భౌతిక, రసాయనశాస్త్ర ప్రతిభాసంపన్నుడైన సమ్మారెడ్డి సారుగారికి సమాదరంగా లభించింది. సైన్స్ ఉపాధ్యాయుల మౌఖిక పరీక్షలో గెలిచి నిలిచి వరంగల్ మహబూబియా హైస్కూల్ నుండి డెప్యుటేషన్‌పై వచ్చి సర్వేల్ గురుకుల పాఠశాలలో 05-09-1972 నాడు చేరినారు.

ఆ సమయానికి 8వ తరగతి విద్యార్థులమైన మాకు సమ్మారెడ్డి సార్ రసాయనశాస్త్రాన్ని బోధించేవారు. విలక్షణమైన, విజ్ఞానదాయకమైన బోధనాశైలి సమ్మారెడ్డి సార్‌ది. స్వచ్ఛమైన తెల్లని వస్త్రధారణతో ప్రతీరోజూ పాఠ్యాంశ బోధనా ప్రారంభానికి ముందు సమకాలీన సామాజికాంశాలను, సందర్భోచిత కథలను ముందుగా చెప్పి విద్యార్థులను విషయగ్రహణకు ఉన్ముఖీకరణలను చేసి పాఠ్యాంశాన్ని ప్రారంభించేవారు. అలా ఆయన బోధనాంశ ప్రారంభానికి ముందు విద్యార్థులు ఏకాగ్రతకు లోను కావలిసిందే. ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రక్కకు చూపు తిప్పుకునే అవకాశం కూడా ఉండేది కాదు. సారు చూపు ప్రతీ ఒక్క విద్యార్థి మీద అంత నిశితంగా ఉండేది. క్రమశిక్షణకు, ఉత్తమ శిక్షణకు మారుపేరు సారు. స్పష్టమైన ఉచ్చారణ, విషయ సంపన్న బోధన, విడమర్చి చెప్పే విధానం ఆదర్శనీయంగా ఉండేది. 1972-1973 విద్యా సంవత్సరానికి సర్వేలు గురుకుల పాఠశాలలో సారు చెప్పిన రసాయనశాస్త్ర పాఠాలు ముఖ్యంగా పీరియాడిక్ టేబుల్స్, మూలకాలు వాటి పరమాణుభారాలు, రసాయన సమీకరణల విశ్లేషణ వివరాలు, రసాయన పదార్థాల భౌతిక, రసాయన ధర్మాలు, ఉపయోగాలు ధారణలో ఉండిపోయేవి. ఉపాధ్యాయుడంటే సమ్మారెడ్డి. బోధనావిధానమంటే ఆయనది.

డిప్యుటేషన్ పీరియడ్ పూర్తి కావడంతో సార్ 15-11-1973 నాడు తిరిగి వరంగల్ మహబూబియా హైస్కూల్‌కు వెళ్ళిపోయారు. అక్కడ బోధనతోపాటు ఆయన అధ్యయన దాహాన్ని తీర్చుకున్నారు. 1975లో కాన్పూర్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎస్సీ., మ్యాథ్స్ రాసి ప్రథమశ్రేణిలో ప్రప్రథముడుగా ఉత్తీర్ణుడయ్యాడు. పూణే విశ్వవిద్యాలయం నుండి జూన్ 1978లో ఎం.ఇడి., పూర్తి చేశాడు. ఉన్నత ఉద్యోగానికి పీజీ విద్యార్హతలు సమకూరిన ఆరు నెలల్లోనే 18-10-1978లో ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జూనియర్ లెక్చరర్‌గా ప్రమోషన్ పొందాడు. అక్కడి అటవీ ప్రాంత కళాశాల విద్యార్థులకు ప్రీతిపాత్రుడైన ఉపన్యాసకుడిగా పేరు గడించాడు. ఆ తరువాత కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యాడు. ఆ తరువాత బి.టి.ఎస్. వరంగల్ టి.టి.సి. కళాశాలలకు ప్రభుత్వ ఆహ్వానం మేరకు బదిలీ అయి అక్కడ గణిత శాస్త్రోపన్యాసకులకు గణితశాస్త్ర బోధనలో మెలుకువలు నేర్పాడు. సార్‌కు సాహిత్యంపై మంచి అభిరుచి ఉంది. టి.టి.సి. కళాశాలలో 'శోధన' అనే విజ్ఞాన పత్రికను నడిపాడు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి అధ్యాపకులలోని సాహిత్యాభిరుచులను వెలికితీసేవాడు. ఒకవైపు గణితశాస్త్ర అధ్యాపకులకు టి.టి.సి.లో శిక్షణ ఇస్తూనే జనాభా విద్యపై పరిశోధన చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఫిల్.; పిహెచ్.డి., డిగ్రీలను పొందాడు. అచిరకాలంలోనే 1984లో వరంగల్ బి.ఇడి., కళాశాలలో గణితశాస్త్ర శిక్షణోపన్యాసకుడిగా ప్రభుత్వం చేత నియమితులయ్యారు. అక్కడ సుమారు 16 సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేసి ఎందరో గణితశాస్త్ర అధ్యాపకులను తీర్చిదిద్దారు. ఎద, మెదడుల కలయికతో జీవితం సాగాలనే ఆలోచనతో అక్కడ 'జ్యోతిర్మయి' మాసపత్రికను నడిపారు. వారి బోధనలో శిక్షణ పొందిన గణితశాస్త్ర అధ్యాపకులందరూ సమ్మారెడ్డి సార్ అంటే ఇప్పటికీ "ఆయన ఒక ఆదర్శ గణిత శాస్త్ర అధ్యాపకుడని" కొనియాడుతారు. ప్రభుత్వం సారు గణితశాస్త్ర శిక్షణావిధానాన్ని గమనించి ఒక సంవత్సర కాలంతోపాటు ఎస్.సి.ఇ.ఆర్.టి.లో గణితశాస్త్ర అధ్యయన, అధ్యాపనల పట్ల శిక్షణ ఇప్పించారు. 2000 సంవత్సరంలో సార్ వరంగల్ డైట్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమితులై 2004 పదవీ విరమణ వరకు అక్కడ పనిచేశారు. తనకు అభిమాన నాయకుడైన లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని తన స్వంత ఖర్చులతో కళాశాల ఆవరణలో ఏర్పాటుచేశాడు.

గణిత శాస్త్ర పరిశోధకుల కెందరికో ఎం.ఫిల్.; పిహెచ్.డి., డిగ్రీలు చేయడంలో ఉచితంగా సముచిత సహాయం అందించారు.

పదవీ విరమణ అనంతరం కూడా ఆయన విద్యాబోధనా కాంక్ష ఆగలేదు. ఓ.జి.ఎ. వారి అభ్యర్థన మేరకు 2004 నుండి 2009 వరకు ఎ.బి. బి.ఇడి., కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఆ కళాశాలను ఉత్తమ బి.ఇడి., కళాశాలగా తీర్చిదిద్దాడు. సారు కృషి వల్లనే ఆ కళాశాలకు ఎం.ఇడి., మంజూరు అయ్యింది.

సార్‌కు ఇద్దరు కుమారులు. ఒక బిడ్డ. పెద్దాయన స్థానిక వరంగల్ బి.ఇడి., కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాడు. చిన్నబ్బాయిది ప్రైవేట్ ఉద్యోగం. బిడ్డ ఎం.ఏ., ఇంగ్లీషు బి.ఇడి., చేసి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది.

పని మీద చిన్న కొడుకు దగ్గరకు వచ్చి హైద్రాబాద్‌లో ఉంటుండగా మెట్లమీది నుండి జారిపడి తలకు దెబ్బ తగిలి మెదడులో రక్తం గడ్డకట్టి కోమాలోకి వెళ్ళి హాస్పిటల్‌లో 10 రోజులు ఉండి 13-12-2022 నాడు పరమపదించారు.

ఎవరితోనూ రాజీపడని కఠిన క్రమశిక్షణ ఆయన చిరునామ. స్నేహశీలం ఆయన వ్యవహారం. కాళోజీ అంటే అమితాభిమానం. రామాశాస్త్రి ఆయనకు జీవిత స్నేహితుడు.

బోధనకు తప్పా ఆయన ధనసంపాదనకు ఏనాడూ విలువ ఇవ్వలేదు. కుటుంబ క్షేమాన్ని పెద్దగా ఆలోచించక జ్ఞాన సముపార్జనం, గణితశాస్త్ర బోధనం, నిత్యం మామూలు తెల్లని వస్త్రధారణం జీవితంగా బతికిన అద్భుత గణిత అధ్యాపకుడు డా॥ సమ్మారెడ్డి సారు. ధన సంపాదనే పరామార్థమైన లోకంలో అటువంటివారు నూటికో కోటికో ఒక్కరు. ఆయన నోటి నుండి అప్పుడప్పుడూ వెలువడే ఆణిముత్యమైన మాట. "The excellence does not lie in the infrastructure and facilities. The dedication, Discipline and strong determination to work, are the seeds of excellence.

There can be muddy teaching in Marble halls and Marvelous teaching in Muddy halls".

స్వగృహే పూజ్యతే మూర్ఖ: స్వగ్రామే పూజ్యతే ప్రభు:
స్వదేశే పూజ్యతే రాజా విద్వాన్ సర్వత్ర పూజ్యతే.

-డా॥ టి. మల్లారెడ్డి
సెల్:9849192154

పుస్తక మహోత్సవంలో కరీంనగర్ కవులకు పురస్కారాల పంట

పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి జీవన సాఫల్య పురస్కారాన్ని బహు భాషావేత్త డాక్టర్ నలిమెల భాస్కర్‌కు ప్రదానం చేస్తున్న సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ తదితరులు.







అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ బుక్ ట్రస్ట్ మరియు కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ జ్యోతిరావు పూలే పార్కులో మార్చి 2 నుండి 8వ తేదీ వరకు పుస్తక మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.సుమారు 50 పుస్తకశాలలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, అదనపు కలెక్టర్ జి. వి. శ్యాం ప్రసాద్ లాల్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు నిర్వహింపబడినాయి.

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే అనేక కళారూపాలతో పాటు మహిళా చైతన్యం కోసం పలు కార్యక్రమాలు జరిగాయి. బాలల సర్వాంగీన వికాసం కోసం ప్రత్యేక పోటీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

ప్రతిరోజు సాహిత్య సమాలోచన కార్యక్రమాలు జరిగాయి. సాహిత్య అంశాలపై చర్చలు, ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు.కరీంనగర్ కవులు, రచయితలను ప్రోత్సహించడానికి ఏడు రోజులు ప్రతిరోజు ఒక్కోకవి/ రచయితకు జిల్లాకు చెందిన సాహితీ దిగ్గజాల పేరున పురస్కారాలు, సాహిత్య అకాడమీ -జిల్లా యంత్రాంగం సంయుక్తంగా అందజేశారు. వానమామలై జగన్నాథాచార్యులు పురస్కారాన్ని అన్నవరం దేవేందర్ కు,పాకాల యశోదా రెడ్డి పురస్కారాన్ని రేగులపాటి విజయలక్ష్మి కి, ముద్దసాని రామ్ రెడ్డి పురస్కారాన్ని సుదర్శనం వేణుశ్రీకి,డాక్టర్ గోపులింగారెడ్డి పురస్కారాన్ని డాక్టర్ మచ్చ హరిదాసుకు,రేగులపాటి కిషన్ రావు పురస్కారాన్ని డాక్టర్ డింగరి నరహరి ఆచార్యకు, డాక్టర్ బొద్దుల వెంకటేశం పురస్కారాన్ని దాస్యం సేనాధిపతికి ప్రదానం చేశారు.

ఒక్కొక్కరికి శాలువా, ప్రశంసా పత్రంతో పాటు పదివేల రూపాయలతో సత్కరించారు. మార్చి 8వ తేదీ చివరి రోజున జరిగిన ముగింపు సభలో పద్మశ్రీ డాక్టర్ శ్రీ భాష్యం విజయసారథి జీవన సాఫల్య పురస్కారాన్ని డాక్టర్ నలిమెల భాస్కర్ కు అందజేశారు. ఈ పురస్కారం కింద శాలువా ప్రశంసా పత్రాలతో పాటు 50 వేల రూపాయల నగదు ప్రదానం చేశారు.







పుస్తకాల ప్రదర్శన ప్రాంగణం యొక్క ద్వారాలకు డాక్టర్ శ్రీ భాష్యం విజయసారథి, రేగులపాటి కిషన్ రావు పేర్లను నామకరణ చేశారు.

కార్యక్రమాల నిర్వహణలో గాజుల రవీందర్,నంది శ్రీనివాస్,కె.తిరుపతి,సి.వి.కుమార్, సరసిజ, శ్రీకర్, కె.ఎస్. అనంతాచార్య తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్,తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా కలెక్టర్ ఆర్. వి.కర్ణన్, అదనపు కలెక్టర్ జీ.వి. శ్యాం ప్రసాద్ లాల్ మరియు జిల్లా యంత్రాంగానికి కవులు, రచయితలు ధన్యవాదాలు తెలిపారు.

-బుర్ర విజయలక్ష్మి నాగరాజ్
సెల్: 9966559567

డాక్టర్ బొద్దుల వెంకటేశం పురస్కాకారాన్ని అందుకుంటున్న కవి దాస్యం సేనాధిపతి

.రేగుల పాటి కిషన్ రావ్ పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ డింగరి నరహరి ఆచార్య తరఫున్ రఘు

డాక్టర్ గోపు లింగారెడ్డి పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ మచ్చ హరిదాస్

పాకాల యశోదారెడ్డి పురస్కారాన్ని అందుకుంటున్న కవయిత్రి రెగ్యులపాటి విజయలక్ష్మి

వానమామలై జగన్నాథాచార్యులు పురస్కారాన్ని అందుకుంటున్నకవి అన్నవరం దేవేందర్.

ముద్దసాని రాం రెడ్డి పురస్కారాన్ని అందుకుంటున్న కవి,సుదర్శనం వేణు శ్రీ

నాగన్న పదాలు

ఆటవెలది వేమన్న
వరదన్నే పోతన్న
సామ సదా శివన్న
ఓరి! నాగన్న.

సృష్టిలో తీయనిది
వెలకట్ట లేనిదీ
స్నేహ మేర గొప్పది
ఓరి! నాగన్న.

పైకి పత్తి విత్తులు
తేనె పూసిన కత్తులు
గోముఖ వ్యాఘ్రాలు
ఓరి! నాగన్న.

-నెమలికొండ నాగేశ్వర్ రావు
8688553470

ఏం కావాలి

కూడు, గుడ్డ, గూడు!!
పంచభక్ష్య పరమాన్నాలున్నాయి
రంగురంగుల వస్త్రప్రపంచం ఉంది
బహుళ అంతస్తుల మేడ లున్నాయి!!.
మనిషికి సంతోషం లేదు
ఆనందం అంతకంటే లేదు
జీవితానికి తృప్తి లేదు!!.
తోటివారిని కాదని
తోడులేక పరితపిస్తాడు
ఉన్న గ్రామం వొదిలేసి
అంగారక గ్రహం కావాలంటాడు!!
ఇంటిలోని నవ్వులను కాదని
మింటిలోని నక్షత్రాలు కావాలంటాడు
నిండయిన నిద్రకై
నిద్రలేని రాత్రులు పనిచేస్తాడు!?
ఆగిపో అని కాదు.....
ఆనందంగా సాగిపో అని!
మనిషికి ఏమికావాలి?

-జగ్గయ్య.జి
9849525802

నీ సహకారం

ప్రహరీ లేని పరోపకారాన్ని అందించే - సాకారం - నీ సహకారం
ప్రశాంతిని ప్రసాదించే - అలంకారం - నీ సహకారం
ప్రవచనాలు వల్లిస్తూ - పాడు పన్లు చేయ నివ్వని - వ్యవహారం - నీ సహకారం
ప్రమోదాన్ని - పరుగులు - తీయించే పారవశ్య - సాగరం - నీ సహకారం.
ప్రజ్ఞను మారాకు వేయించే - మనోహరం - నీ సహకారం
ప్రఖ్యాతిని సొంతం చేసుకునేలా చేసే - శ్రీకారం - నీ సహకారం
ప్రశంసిస్తూనే - గతి తప్ప నివ్వని - శుభకరం - నీ సహకారం
ప్రతి కదలికలోనూ - నిన్నలేని అందాన్ని అందించే - మణిహారం - నీ సహకారం.
ప్రలోభాలకు లోబడ నివ్వని - సుమహారం - నీ సహకారం
ప్రతిక్షణం దేనికీ పొంగిపో నివ్వని - పూల దండలోని - దారం - నీ సహకారం
ప్రమోదంగా పలకరిస్తూ - పెట్ట నివ్వదు - కలవరం - నీ సహకారం
ప్రశస్తిని అందుకునేలా - అలరించే - సుమనోహరం - నీ సహకారం.
ప్రయోజకుడిగా మలచే మంగళకరం - నీ సహకారం
ప్రగతిని అందుకునేలా చేసె - మధురాతి మధురం - నీ సహకారం
ప్రకాశంగా పలకరిస్తూ -
కాని పన్లు చేయ నివ్వని కాసారం- నీ సహకారం
ప్రతి కదలిక లోనూ - నీకు నేనున్నానుగా అంటూ -
పూర్ణిమ - స్నేహ రేఖల నందించే వరం - నీ సహకారం.

-లంకా వెంకట సుబ్రహ్మణ్యం
సెల్: 94404 48650

పుస్తక సమీక్షలు

దివ్యజీవిత సత్యాలైన సత్కథా రత్నాలు- ఆర్.సి.కృష్ణస్వామిరాజు

తత్త్వబోధన ప్రధానలైన నలభై కథలను, కథా రచన రచయిత ఆర్.సి.కృష్ణస్వామిరాజు, 'గతం గతః' కథా సంపుటిగా ప్రచురింపచేసారు. సరళ సుందరంగా, వస్తు భాషా శైలిపరంగా తప్పక చదవాలనిపించే కథలు అల్లడంలో కృష్ణస్వామిరాజు సిద్ధహస్తులు.జీవితానుభవాలను కథాత్మకంగా, కుతూహలంగా చదివించే టట్టు రాసే ప్రజ్ఞ, పలు గ్రంథాల రచయితగా కృష్ణస్వామి రాజు స్వంతం చేసుకొని తెలుగు సాహి త్యం లో లబ్ధ ప్రతిష్ఠత సాధిస్తున్నారు. గతాన్ని మరిచి, భవిష్యత్ మనచేతిలో లేదని వర్తమానం సత్యంగా జీవించా లనే వాస్తవిక సత్యాన్ని అందించే 'గాలి గోపురం'తో ప్రారంభమై, ఎత్తు పల్లాలు అనివార్యమైన జీవన గమ్యంలో మంచిని పెంచుతూ, విలువైన కాలాన్ని ఆనందంగా ఆస్వాదించాలని చెప్పే 'ఏ నిమిషానికి ఏమి జరు గునో..' కథ వరకు అన్నీ, ఆణిము త్యాలే. శాంతి, సుఖంతో ప్రతి వ్యక్తీ నిస్వార్థంగా ప్రేమను పంచి పెట్టాలని, సమస్యల నుంచి తప్పించుకోకుండా పోరాడాలని, ఇచ్చుటలో ఉన్న హాయి వేరే ఎచ్చటా లేదని అనిర్వచనీయ అనుభూతి పొందాలని, గురు అనుగ్రహం పొందాలని, సేవ పరోపకారం జీవన విధానంగా బ్రతకాలని, కోతి లాంటి మనసును ప్రకృతితో మమేకమై అదుపు చేసుకో వాలని, యోగం ధ్యానం, మితాహా రం, పనిచేయడం దైవకార్యంగా నిర్వర్తించా లని దైనందిన జీవితంలోని సంఘట నలు, కథా వస్తువులను సులభ గ్రా హ్యంగా మనస్సును ఆకట్టుకొనే రీతి లో సూటిగా రచయిత చదివింప చేస్తారు. ఆధ్యాత్మిక బోధనలంటే ఆమడ దూరం పారి పోయే సామా న్యులకు, కథా రూపాలలో మధురమైన ఔషధ గుళికలుగా అందించి ఆలోచింపచేయడం లోను, ఆచరణాత్మకం గా సుఖ సంతోషాలతో బ్రతికేటట్టుగా ఈ కథలు పరమార్థాన్ని అందించే సత్కథా రత్నాలుగా సృష్టించిన ఆర్.సి. కృష్ణస్వామిరాజు అభినందనీయులు.

ప్రతులకు:
ఆర్.సి. కృష్ణస్వామి రాజు
22-4-71, బ్యాంక్ కాలనీ,
మంగళం రోడ్, తిరుపతి-517 501
సెల్: 9393662821

-జయసూర్య
సెల్:9014948336
9394775088

కన్నడ సాహిత్యానికి నవ్య రూపాన్నిచ్చిన "యు.ఆర్.అనంత మూర్తి"



'ఏకాంతంలో వేటినయితే నమ్ముతామో వాటిని గురించి బహిరంగంగాచెప్పే సామర్థ్యాన్ని మనం ఎప్పుడూ పోగొట్టుకోకూడదు. మనం మనతోనే అబద్ధాలు చెబుతూ పోయేంతగానే కాక ఆ అబద్ధాన్ని నమ్ముతూ పోయేంతగా కూడా పథ భ్రష్టుల మైపోతే ఇక మనల్ని ఎవరూ రక్షించలేరు'

"కళాకారుడు ఒక గోరిల్లాయే కాక ఒక ధర్మయోధుడు కూడా'' అన్నాడు యు. ఆర్.అనంతమూర్తి

" ఏ కళ అయినా తనభాషను తానే ఎంచుకుంటుంది.. తాను భారతీయుడిని కనుక నా రచనలు భారతీయ భాషలోనే సాగాయి." కాలము స్మృతి ఈ రెండూ ఆయన సృజనాత్మక జీవితం లో ప్రధాన భూమికను పోషించాయి

అనంతమూర్తి పశ్చిమకర్ణాటకకు చెందిన మధ్వబ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చినవాడు. ఆయన 1932 డిసెంబర్ 21 నా కర్ణాటకలోని షిమోగా జిల్లా లోని తీర్తహల్లి తాలూకాలో ఒక చిన్న గ్రామంలో జన్మించాడు. అనంతమూర్తి దుర్వాసదపురం అనే గ్రామంలోని సాంప్రదాయ సంస్కృత పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించాడు. అక్కడ ప్రాథమిక విద్య అనంతరం, తిర్థహాళ్ళి, మైసూరులో విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. మైసూరు విశ్వవిద్యాలయంలో ఆంగ్లభాషలో ఎం.ఏ పట్టభద్రుడయ్యాడు. ఆ తరువాత ఉన్నత విద్యకై ఇంగ్లాండుకు వెళ్ళాడు. కామన్ వెల్త్ విద్యార్థి వేతనానికి అర్హుడై, 1966లో ఇంగ్లీషు, సాహిత్యంలో పీ.హెచ్.డి. పొందారు.

మధ్య బ్రాహ్మణ కుటుంబాల్లో ఆచారాలు కాలక్రమంలో ఎట్లా సంకుచితంగానూ, అమానుషంగానూ మారిపోయాయో ఆయన తన సాహిత్యమంతటా ఎత్తిచూపుతూ విమర్శిస్తూ వచ్చాడు. కాని ఒక చింతనావైఖరిగా ఆయనలో మాధ్యం బలంగా మిగిలి ఉండటమే కాక ఆయన్ను చివరిదాకా నడిపించిందనే చెప్పాలి..మరో గొప్ప కన్నడ రచయిత, మహాకవి కువెంపు కూడా ఆ తాలూకా వాడే. పర్వత ప్రాంతమయిన మాలేనాడు లో జన్మించిన ప్రతిభా సంపనులయిన ఆ ఇద్దరు రచయితలూ వేర్వేరు కాలాల్లో ఈ శతాబ్దపు గొప్ప కన్నడ సాహిత్యానికి నవ్య రూపాన్నిచ్చారు. కువెంపు 'నవోదయ ఉద్యమ సతాపకుల్లో ఒకరు కాగా 'నవ్య ఆధునిక వాదాన్ని' అనంత మూర్తి ముందుకు నడిపించారు. అనంతమూర్తి కువెంపు, శివరామకారంత్ లాంటి మహా రచయితలు రూపొందించిన కన్నడ సాహిత్యానికి వారసుడిగా నిల బడ్డాడు. అనంతమూర్తి తండ్రి ఉడిపి రాజగోపాలచార్య, తల్లి సత్యమ్మ (సత్యభామ) ఉడుపి రాజగోపాలాచార్య అనంతమూర్తి (1932-2014) ఇరవయ్యవ శతాబ్ది ఉత్తరార్థంలో భారతీయ సాహిత్య ప్రపంచంలో అగ్రశ్రేణి సాహితీకారుడిగా గుర్తింపు పొందాడు. ఆయన 1965 లో రాసిన సంస్కార నవలని 1970 లో పతాభి తెరకెక్కించడం, ఆ సినిమాకు అవార్డులతో పాటు సంచలనాలు కూడా సొంతం చేసుకోవడంతో అనంతమూర్తికీ, నవ్య కన్నడ సాహిత్యానికీ దేశంలోనే కాక ప్రపంచంలో కూడా ప్రశస్తి రావడం మొదలయ్యింది.

అనంతమూర్తి 6 నవలలూ, 42 కథలూ, ఒక నాటకం, 5 కవితాసంపుటాలు, ఒక నాటకం, 5 వ్యాస సంపుటాలు వెలువరించారు.

మైసూరు విశ్వవిద్యాలయం లో ఉన్నత విద్యనూ అభ్యసించిన తర్వాత 1956 లో అక్కడే ఇంగ్లీషు విభాగంలో ఉపాధ్యాయుడిగా పని ప్రారంభించాడు. తర్వాత బ్రిటన్ లోని బర్మింఘం విశ్వవిద్యాలయం లో పీ.హెచ్.డీ చేసారు. తర్వాత మైసూరు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గానూ, శివాజీ, అయోవా విశ్వవిద్యాలయాల్లో విజిటింగ్ ప్రొఫెసర్ గానూ వున్నారు. తర్వాత కొట్టాయం లోని మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయానికి వైస్ చాన్సెలర్ గానూ, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కు అధ్యక్షుడి గానూ అనంత మూర్తి పని చేసారు. తర్వాత కేంద్ర సాహిత్య అకాడెమీ అధ్యక్షుడి గానూ పనిచేసారు.ఇట్లా ఆయన నిర్వహించిన పదవులన్నింటి కంటే ఆయన గొప్ప స్నేహ శీలి. ఆయన స్నేహితుల్లో ఆశిష్ నంది, మను చక్రవర్తి, గిరీష్ కాసరవెల్లి, శివ విశ్వనాథన్ లాటి ఎందరో వున్నారు. కే.వి.సుబ్బన్న తో కలిసి "హెగ్గోడు" గ్రామంలో ఏర్పాటు చేసిన "నినాసం" గొప్ప కృషి. అర్థవంతమయిన సినిమాకు, నాటకానికి అదొక గొప్ప గ్రామీణ వేదిక. ఆయన రచనలు అనేక భారతీయ భాషల్లోకె కాకుండా ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్,జర్మన్, బల్గేరియన్, తదితర అనేక ప్రపంచ భాషల్లోకి అనువాదం అయ్యాయి.

అనంతమూర్తి ఆధునికులతో సంప్రదాయం గురించీ, సంప్రదాయవాదులతో ఆధునికత గురించీ మాట్లాడతాడు. ఇరువర్గాలవారూ తమ తమ దృక్పథాల్లో ఎంత సంకుచితంగా ఉన్నారో ఎత్తి చూపుతాడు. తమ బవళ్రీట లో కూరుకుపోయినవాళ్ళకి నీబిష్టవతీ అంటూ ఒకటుందనీ, ఆ ఇతరాన్ని తెలుసుకోవలసిన, అర్థం చేసుకోవలసిన, దానికింత చోటు ఇవ్వవలసిన అవసరముందనీ వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తాడు.

శాస్త్రీయ, సామాజిక విశ్లేషణకి రూపకలంకారాన్ని వాడుకోవడం అనంతమూర్తిలో మరో గొప్ప విశేషమని అందరూ అంగీకరించిందే. సోదాహరణంగా సత్యాన్ని వివరించడం కొత్తకాదు. ప్లేటో ఈ పనిచేసాడు. ప్రాచీన భారతీయ దార్శనికులు ఘటపటాదులత్తో ఇదే చేసారు. అయితే నువ్వెంచుకునే రూపకాలంకారం ఎంత స్థానికంగా, ఎంత సమకాలికంగా ఉంటే అదివ్వగల స్ఫూర్తి అంత తీవ్రంగా ఉంటుంది. మానవ చైతన్యంలోని అవస్థలని వివరించడానికి రామకృష్ణ పరమహంస బెంగాల్లోని మిద్దె ఇంటిని ఉదాహరణగా వాడుకున్నప్పుడూ, కంటి ముందు కనిపించే దృశ్యం అనిత్యమని చెప్పడానికి రమణమహర్షి సినిమాతెరను ఉదాహరణగా చెప్పినప్పుడూ ఆ రూపకాలంకారాలు శక్తివంతంగా కనిపించింది అవి వారి వారి స్థానికతనుంచీ, సమకాలిక వాస్తవికతనుంచీ రావడమేకారణం. ఆ పద్ధతిలోనే అనంతమూర్తి భారతీయ సభ్యతలోని రెండుముఖాల్ని

-వారాల ఆనంద్
9440501281

వివరించడంకోసం ఇంటిముంగిలి-పెరడు (టతీనీనిబి ఎజీతీట-ఎజీఇ ఎఎజీతీట) అనే రూపకాన్ని ఎంతో ప్రజ్ఞతో వాడుకున్నారు. ఆ ఒక్క ఉదాహరణద్వారా ఆయన భారతీయ సభ్యతకీ, సంస్కారానికీ, భాషాప్రయోగానికీ, సాహిత్యానికీ, ఎన్నింటినో వివరించే ప్రయత్నం చేసారు.

ఆయన రచనల్లో విశిష్టమయినది సంస్కార నవల. అది సినిమాగా రూపొంది గొప్ప పేరును పొందింది అంతే వివాదాన్నీ కష్టాన్నీ ఎదుర్కొంది. కథ విషయానికి వస్తే



నారాయణప్ప అనే బ్రాహ్మణుడు తాను నిర్వహించే బ్రాహ్మణ విధులన్నింటినీ మానేసి మద్యమాంసాలకు అలవాటు పడతాడు. భగవధారాధన విడిచి పెట్టి వేశ్యతో సహజీవనం చేస్తాడు. అలా జీవిస్తూ అతను మరణిస్తాడు. అటువంటప్పుడు బ్రాహ్మణ ఆచారాల ప్రకారం అతనికి దహన సంస్కారాలు చెయ్య వచ్చునా? చెయ్యకూడదా? అన్నది ఆ అగ్రహారంలో పెద్ద సమస్యయి కూచున్నది.

ఆయన రచనల్లో విశిష్టమయినది సంస్కార నవల. అది సినిమాగా రూపొంది గొప్ప పేరును పొందింది అంతే వివాదాన్నీ కష్టాన్నీ ఎదుర్కొంది.





నవల ఏం చేసిందంటే భాషను పాఠకులకు పరిచితం చేసింది. అక్షరాస్యత పట్ల ఆసక్తి పెంచింది. జీవితాన్ని అర్థం చేసుకోవడం నేర్పింది. సంస్కరణ అభిలాషను పాదుకొల్పింది. చారిత్రక ఘటనలను రీప్లే చేసింది. తాత్త్విక దృష్టిని అలవర్చింది. సామాన్యుడికి అతడి బలహీనతలు బలాలు తెలియచేసింది.





గ్రామంలోని బ్రాహ్మణులంతా కలిసి తమ నాయకుడు, గౌరవనీ యుడు, పండితుడూ అయిన ప్రాణేశాచార్యను సలహా అడుగుతారు. ప్రాణేశాచార్య సంధిగ్ధంలో పడతాడు. ఒక వ్యక్తి వ్యక్తిత్వం మీద ఇంకో వ్యక్తికి ఎంతవరకూ హక్కున్నది? గ్రంథాలు, పుస్తకాలు తిరిగేసినా అతని కేమీ పరిష్కారం కనిపించలేదు. ప్రాణేశాచార్య వైవాహిక జీవితం సుఖమయం కాదు. వివాహమైనప్పట్నుంచి అతని భార్య రోగిష్టిగానే వున్నది. నారాయణప్ప భౌతిక దేహం ఇంకా అలా వుండగానే అతను, ఆ వెలయాలితో తటస్థపడి, ఆమెను అనుభవించాడు. తానేం చేశాడో ప్రాణేశాచార్య తెలుసుకున్నాడు. పాప పంకిలమైన బాట మీద జీవిస్తూ ధర్మశాస్త్రాలు వల్లిస్తూ నీతులు చెప్పడం సంస్కారం కాదనుకున్నాడు. నారాయణప్పకు అంత్యక్రియలు జరపడానికి నిర్ణయించుకుంటాడు. స్థూలంగా అది కథ. ఆ నవలను ఆధారం చేసుకుని సినిమా రూపొందింది. ఈ సినిమా తీసిన తిక్కవరపు పతాభిరామిరెడ్డిది నెల్లూరు. ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలోను, రవీంద్రనాథ్ టాగూర్ వద్ద శాంతి నికేతన్ లోను చదివాడు. అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. ఇంగ్లీషు లిటరేచర్ చదివాడు. న్యూయార్క్ లోని మ్యూజియం ఆఫ్ మోడ్రన్ ఆర్ట్ లో సినిమాల గురించి చదివాడు.

పెళ్లినాటి ప్రమాణాలు,శ్రీకృష్ణార్జున యుద్ధము మొదలైన చిత్రాలను నిర్మించిన జయంతి సంస్థలో భాగస్వామిగా ఉన్నాడు. వాస్తవిక చిత్రాలను, ప్రయోజనాత్మకమైన చిత్రాలను రూపొందించాలన్న తపన ఉండడంతో ఆ దిశలో ఆలోచన మొదలు పెట్టాడు. నిర్మించాలన్న ఉద్దేశం ఇతడికి ఉండేది. అపుడు కన్నడలో విశేష సంచలనానికి గురయిన 'సంస్కార' నవల గురించి విని దాని పైన సినిమా తీయాలని అనుకున్నాడు.

కన్నడ నేపథ్యం వున్న కథ కాబట్టి, కన్నడ ప్రాంతంలో విశేష ప్రచారం లో ఉన్న నవల కాబట్టి సినిమా ను కూడా కన్నడ భాషలో నిర్మించాలని పతాభి భావించాడు. "మెడ్రాస్ ప్లేయర్స్" అనే నాటక సంస్థలోని అమెచ్యూర్ కళాకారులతో ఈ సినిమాను నిర్మించాలని నిర్ధారణకు వచ్చాడు. ఆ సంస్థ సభ్యుడైన గిరీష్ కర్నాడ్ ను హీరో గా తీసుకోవడమే కాక ఆయనతోనే సంభాషణలు, స్క్రీన్ ప్లే వ్రాయించాడు. కథా నాయికగా తిక్కవరపు పతాభి రామిరెడ్డి భార్య "స్నేహలతా రెడ్డి" నటించారు. సింగీతం శ్రీనివాసరావును ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా తీసుకున్నాడు. ఈ సినిమా నిర్మాణానికి లొకేషన్ కు అనువైన స్థలంగా శృంగేరీ పీఠానికి సమీపంలో ఉన్న వైకుంఠపురం అనే గ్రామాన్ని ఎన్నుకున్నారు. అయితే ఆ గ్రామంలో షూటింగు జరుపుకోవడానికి శృంగేరీ పీఠాధిపతి శంకరాచార్య అనుమతి కావాలి. అది అంత సులభంగా లభ్యం కాలేదు. మొత్తానికి పీఠాధిపతి అనుమతితో ఆ గ్రామంలో, గ్రామ పరిసరాలలో షూట్ చేసి 20 రోజులలో చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ చిత్రానికి టామ్‌కోవన్ అనే ఆస్ట్రేలియన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించాడు. ఈ చిత్రంలో సెట్లు లేవు. ఏ నటునికి మేకప్ వేయలేదు. ఏ పాత్రకైనా గడ్డం పెరగవలసి వస్తే ఆ నటుడికి గడ్డం పెరిగే వరకూ నిరీక్షించారే కాని ఎవరికీ ఎక్కడా గడ్డం అతికించలేదు. ఈ చిత్రంలో పాటలు లేవు. కాని బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మాత్రం ఉంది. ఈ సినిమాకు రాజీ తారానాథ్ సంగీతం చేకూర్చాడు. కేవలం మూడు వాయిద్యాలను మాత్రమే నేపథ్య సంగీతంలో వాడారు. ఈ సినిమాని కేవలం లక్ష 20 వేల రూపాయల బడ్జెట్ తో రూపొందించారు.

సంస్కార సినిమాని చూసిన సెన్సార్ సభ్యులు ఒక కులానికి సంబంధించిన కథ అని అభ్యంతరం చెప్పారు. విడుదలకు అనుమతులు నిరాకరించారు. బొంబాయిలోని సెన్సార్ బోర్డుకు ఈ సినిమాను పంపారు. అక్కడ కూడా ఈ సినిమా ప్రదర్శనకు అనువుగా లేదని తీర్పు ఇచ్చారు. అప్పుడు పార్లమెంటు సభ్యుడుగా వున్న నటుడు కొంగర జగ్గయ్య అప్పటి సమాచారశాఖా మంత్రి దగ్గరకు నిర్మాత పతాభిరామిరెడ్డిని తీసుకుని పోయి పరిచయం చేశాడు. ఐ కే గుజ్రాల్ కు ఈ సినిమాను చూసి బాగా నచ్చింది. అదే సమయంలో బెంగళూరులో ఈ సినిమాపై నిషేధం ఎత్తివేయాలని విద్యార్థులు సమ్మెకు దిగారు. మేధావులు, కవులు ప్రభుత్వానికి విన్నపం చేశారు. ఈ సినిమా గురించి పార్లమెంటులో ఒకరోజు చర్చ జరిగిన తరువాత ఒక్క కట్ కూడా లేకుండా ప్రదర్శనకు అనుమతి లభించింది. అయితే ఎ సర్టిఫికెట్ లభించింది. చిత్ర నిర్మాణం పూర్తయ్యాక సంవత్సరానికి ఇది సెన్సార్ ఇబ్బందులను అధిగమించి విడుదల అయ్యింది. ఈ సినిమా ఆర్థికంగా విజయవంతమయ్యింది. సంస్కార సినిమాకు జాతీయ ఉత్తమ సినిమా అవార్డు తో పాటు రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. అదొక చారిత్రాత్మక సినిమాగా మిగిలింది.

సుదీర్ఘ వచనం' సమగ్ర జీవితాన్ని చూపిస్తుంది. సమస్య సమగ్రతను చూపుతుంది. ఒక చారిత్రక సందర్భాన్ని సమూలంగా చర్చిస్తుంది. అనుభూతినో, ఆలోచననో, దర్శనాన్నో, వికాసాన్నో అది ప్రతిపాదిస్తుంది. సుదీర్ఘ వచనం కలిగిన 'నవల' ఆ పని చేస్తుంది. ఒక రచయిత తాను రచయితనని నిరూపించుకోవడానికి నవల రాయాలని పాశ్చాత్యులు భావిస్తారు. పాశ్చాత్యులకు నవల ప్రియ పఠన వచనం. నేటికీ అమెరికా, యూరప్‌లలో నవలకు ఉన్న గిరాకీ హ్రస్వ వచనం కలిగిన కథకు లేదు. అంతర్జాతీయ అవార్డులు, నోబెల్ బహుమతి నవలను పరిగణించినట్టుగా ఇతర వచనాలను పరిగణించవు. ఆ విధంగా పోల్చి చూసినప్పుడు తెలుగు నవల ప్రయాణం ఎత్తు పల్లాలను చూస్తూ ముందుకు సాగుతోంది. పాశ్చాత్యులకు యుద్ధం ఒక ప్రధాన నవలా వస్తువు. లైంగిక వ్యామోహాలు కూడా. కాని తెలుగు నవల ఆదర్శాన్ని తన ఆత్మగా స్వీకరించింది. కందుకూరి వీరేశలింగం, చిలకమర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ వంటి ఉద్దండులు ఒజ్జలుగా మారి తెలుగు నవలా బాటలు వేశారు. ఆ తర్వాత గుడిపాటి చలం, విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, ఒద్దిరాజు సోదరులు, సురవరం, వట్టికోట ఆళ్వారుస్వామి, దాశరథి రంగాచార్య తదితరులు ఆ బాట లను విశాలం చేస్తూ అశ్వ రథాలను, ఏనుగు అంబారీలను నడిపించారు. ఆపై స్త్రీలు ఆ రచనా కళను హస్తగతం చేసుకున్నారు. రంగనాయకమ్మ పురోగామి నవలకు ఆధార కేంద్రం నిర్మించారు. వాసిరెడ్డి సీతాదేవి నవల 'మరీచిక' నిషేధం పొందే స్థాయిలో నవల శక్తిమంతం అయ్యింది.

నవల ఏం చేసిందంటే భాషను పాఠకులకు పరిచితం చేసింది. అక్షరాస్యత పట్ల ఆసక్తి పెంచింది. జీవితాన్ని అర్థం చేసుకోవడం నేర్పింది. సంస్కరణ అభిలాషను పాదుకొల్పింది. చారిత్రక ఘటనలను రీప్లే చేసింది. తాత్త్విక దృష్టిని అలవర్చింది. సామాన్యుడికి అతడి బలహీనతలు బలాలు తెలియచేసింది. గోపిచంద్ 'అసమర్థుని జీవయాత్ర', బుచ్చిబాబు 'చివరకు మిగిలేది', వడ్డెర చండీదాస్ 'అనుక్షణికం', రావిశాస్త్రి 'అల్పజీవి', కొడవటిగంటి కుటుంబరావు 'చదువు', భాస్కరభట్ల కృష్ణారావు 'వెల్లువలో పూచికపుల్లలు', నవీన్ 'అంపశయ్య', శ్రీదేవి 'కాలాతీత వ్యక్తులు'... ఇవన్నీ నవీన వస్తు శిల్పాలతో పాఠకులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. అట్లే అనంత మూర్తి రచనలూ గొప్ప ప్రభాన్ని చూపించాయి. కాలాతీతంగా చూపిస్తూనే వుంటాయి. ఆ మహా రచయిత పైఅన గిరీష్ కారవెల్లి రూపొందించిన డాక్యుమెంటరీ సినిమా విలక్షణ మయింది. కేవలం అనంతమూర్తి జీవిత చరిత్ర కాకుండా ఆయన భావాల ఆవిష్కరణ గాసాగుతుంది. 'యు.ఆర్. అనంతమూర్తి.. నాట్ ఏ బియోగ్రఫీ.. అ హైపోతిసిస్' అన్న ఈ డాక్యుమెంటరీ చూసింతర్వాత మన తెలుగులోని గొప్ప కవుల రచయితల, సృజనకారులపైన అలాంటి ఒక్క ఫిలిం రాకపోవడం పట్ల అత్యంత బాధ కలుగుతుంది.

పుస్తక సమీక్ష

'వానమామలై' వారి పోతన చరిత్ర వచనాకృతి-గొడవర్తి సంధ్య సత్కృతి

'అభినవ పోతన' బిరుదాంకితులైన వానమామలై వరదాచా ర్యుల పద్య కావ్యం, 'పోతన చరిత్ర'ను ఆంధ్ర గీర్వాణ భాషా సాహితీవేత్త, కవయిత్రి గొడవర్తి సంధ్య వచనాకృతి చేయడం పండిత, పామర లోకాన్ని హర్షింపచేసే విలక్షణ సుకృత సత్కార్య సంభావితం, తెలుగు పద్యాన్ని చదివి, అర్థం చేసుకొని మాధుర్యాన్ని ఆస్వాదించే మానసిక చైతన్యం, మరుగున పడుతున్న వర్తమానంలో పద్య శ్రావ్య మాధుర్యానికి, సుస్వర రాగాలాపనకు మాత్రమే

కొంత వరకు ప్రాధాన్యత లభిస్తోంది. పరమ భాగవతోత్తముడైన పోతన, ప్రాచీన వ్యాస మహర్షి గీర్వాణ భాషామృతమైన, శ్రీ మన్మహాభాగవతాన్ని శ్రీ మదాంధ్ర మహాభాగవ తంగా తెలుగు భాషా మాధుర్యాన్ని జనరంజకంగా తెలుగునాల్కలపై ప్రభవింపచేసిన ప్రాతఃస్మరణీయు లైన పుణ్య కవితా వతంసులు. అందుకే కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, పోతన మహాకవిని తెలుగుల పుణ్యపేటిగా సంభావించారు. ప్రాచీన సాహితీ వైదుష్యాన్ని పుణికి పుచ్చుకుని కావ్య పరిమళ పద్య కవితా మాధుర్యాన్ని, కారణజన్ముడైన పోతన భక్తి తాదాత్మ్య పారవశ్యాన్ని లలిత మనోహరంగా అందించగల ప్రతిభా సంపన్నులు, వానమామలై వరదాచార్యులు ద్రాక్షా పాక సదృశంగా రచించిన పోతన చరిత్రను, వచనీకరణ చేసే సాహితీ సత్సంకల్పం, సఫలీకృతం చేసి, తెలుగు వచన రచనా ప్రక్రియకు శ్రీమతి సంధ్య కొత్త సొబగు, సులభగ్రాహ్యంగా చదువరులు అర్థం చేసుకోగల అవకాశం అందించటం అభినందనీయం. ఈ పన్నెండు ఆశ్వాసాల వచనాకృతి 'పోతన చరిత్ర'లో తెలుగు భాషా ఔన్నత్యం, తదితర కొన్ని ఘట్టాలలో కవయిత్రి సందర్భోచితంగా ఆసక్తికర అంశాలు తేటపరిచారు. యథా మూలంగా వానమామలై వారి సంప్రదాయ, ఆధునిక పద్యరూప ఔన్నత్య విలువలను అనుసరిస్తూ, గౌరవిస్తు, ఆరాధిస్తూ శ్రీమతి గొడవర్తి సంధ్య ఈ వచనాకృతి అందించారు. 'వానమామలై' వారి మానసపుత్రిక అయిన ఈ మహాపద్య కావ్యాన్ని వచనీకరణం చేసి తెలుగువారికి ఐహిక, ఆముష్మిక భాగ్యం పొందే సాన్నిహిత్యం మరింత సరళీకృతం చేసారు.

ప్రతులకు: సాధన నరసింహాచార్య
203, మారతీ టవర్స్,
కూకట్‌పల్లి, హైదరాబాద్-72
సెల్: 94409 27200

-జయసూర్య
సెల్:9014948336

దేశాన్ని రక్షించుకోవడానికి ఒక నీలి సైనిక కవాతు

చుక్కలు కడలి అలలో
అద్దం చూసుకుంటున్నాయి
మధ్యంతర సంద్రం
ఏదో అలజడిలో ఉంది
ఆకాశంలో ఏదో పూలతోట
పూలు పూస్తున్నట్లు అబాస
ఆ బాలుడు సూర్యాబింబంతో
ఆడుకుంటున్నాడు
కిరణాల పల్లకిలో ఊరేగుతున్నాడు
గుండెల మీద
ఏవో అక్షరాల కిరణాలు
చెక్కుతున్నాయి
ఆ అవిసి చెట్టు
కిందికి పైకి ఊగుతున్నప్పుడు
ఏదో గానం వినిపిస్తుంది
ఆ కొబ్బరితోట
చుట్టూ ఉన్న కొలనులో
తన నీడ చూసుకుంటోంది
ఆ పక్షులు
గుంపులు గుంపులుగా
మేఘాల అంచులకు
ఎగురుతున్నాయి
ఆ పడతి
ఆ పడవ మీద నిలబడి
ఆలపిస్తున్న పాటకు
నది పులకరిస్తుంది
అలలలో
ఆమె చేతులు
తడుపుతున్నప్పుడు
ఆ వేళ్ళ కొసలను చేపపిల్లలు
ముద్దాడుతున్నాయి.
ఆ గిరిజన గూడెంలో
డప్పుల మోతకు
ఆ యువతి విల్లంబులా
వెనక్కి వంగింది.
నక్షత్రాలు
ఆ యువతి కురులపై
మల్లెల్లా వికసించాయి
ఆమె వంకెల వంకెల జుట్టు
భూమిపై పరుచుకున్నప్పుడు
నేల పొటమరించింది
ఆ మట్టెల మోతకు
పొన్నాయి చెట్లు పూసాయి
ఆ గోరింటాకు
వంగి పాదాలకు
నమస్కరించింది.
నిజమే!
ఆ గూటిలో
పక్షులన్నింటిని వదిలారు
అవి అడవికి
అందాలు తెచ్చాయి
నిజమే!
ఇప్పుడు అలలు
ఏదో వాసన వస్తున్నాయి.

మత్తుమందులు
గుండెలమీద
కుంపటి పెడుతున్నాయి
వారి కళ్ళల్లో
ఏవో ఇంద్రలోకాలు
కనిపిస్తున్నాయి
ఈ లోకంలో
వాళ్ళు బానిసలు
అతడు అధ్యాపకుడే
మానవత్వం మరిచాడు
బిడ్డలాంటి విద్యార్థిని
చెయ్యి పట్టుకున్నాడు
వేధించాడు
కబలించాడు
కాటువేశాడు
ఆ ప్రీతి
ఈ దేశ ధర్మాసనం ముందు
వ్రేలాడుతున్న ఓ ప్రశ్న
నిజంగా వాళ్ళు
ప్రేమించుకున్నారు
ఆ తండ్రి
కులం మత్తులో
కత్తి నూరాడు
బిడ్డ కుత్తుకను కోసాడు
నెత్తురు బొట్లు బొట్లుగా
నేల రాలింది
రాజ్యం
ఆ నవ వధువును
రక్షించలేకపోయింది
రాజ్యానికి కూడా
కులం వ్యామోహం
ఉంది సుమా!
రక్షక భటులు
ఎవరిని రక్షిస్తున్నారు?
మాఫియా గ్యాంగునా?
కులం పెత్తందారులు
కోరలు నూరుతున్నారా?
అవును!
శతాబ్దాలు దాటుతున్నా
మనిషి మెదళ్ళలో
పేరుకుపోయే ఉంది
కులం
ఔషధాలు దేనికి
కనిపెడుతున్నారు?
కెన్సర్ కంటే
కులం పెద్ద రోగం
కాదంటారా?
నిజమే!
వాడు కులం బిడ్డే..
అవి కులపు అక్షరాలే..
మానవత్వాన్ని
మంట గలుపుతున్న
విష గుళికలవి
ప్రతీ హత్య వెనుక
ఒక కులం, ఒక అహం ఉంది
ఔను!
ఆ స్కూల్లో
విద్యార్థుల నెత్తిమీద
ముళ్ల కిరీటమే పెడుతున్నారు.
ఆ మాస్టారు
హార్ట్ ఎటాక్‌తో
కుర్చీ మీదే మరణించాడు
వేతనం ఇవ్వలేని
పత్తందారు ఉద్యోగిని
కత్తుల వంతెనపై
నిలబెడుతున్నాడు
ఎక్కడో సముద్ర తీరం
తాకట్టులోకి వెళుతున్న చప్పుడు
దచ్చి వారు,
ఫ్రెంచివారు,
ఇంగ్లీష్‌వారు
ఓడలమీద వచ్చి
ఆక్రమించారు
వీరు విమానాలమీద వచ్చి
ఆక్రమిస్తున్నారు
జయ జయ
ధ్వానాల మధ్యేగా
సంతకాలు జరిగేది
ప్రతీ కలంపోటు వెనుక
ఒక మంత్రాంగం ఉంటుంది
ఒక యంత్రాంగం ఉంటుంది
ఆ ప్రాజెక్టు కట్టడానికి
గుడిసెలు ఖాళీ చేయించారు
ఇప్పుడు వాళ్ళు
సిమెంట్ దుమ్ములో బ్రతుకుతున్నారు
ఆ ఏటి గాలి
వాళ్లకు తగలడం లేదు
ఆ ప్రవాహశీలమైన
నది చప్పుడు
ఇప్పుడు వాళ్ళు వినడం లేదు.
అంబేద్కర్లు నిదురు లేస్తున్నారు
నీలి జెండాలు
రెప రెప లాడుతున్నాయి
దాన్ని రక్షించుకోవడం
ఒక నీలి సైనిక కవాతు
పోరాటమే నేటి ఆయుధం
అంబేద్కరే విముక్తి దాత.

-మహాకవి
డా॥ కత్తి పద్మారావు
సెల్: 9849741695

పుస్తక సమీక్ష

ఉద్యమాల గడ్డ "సిద్దిపేట జిల్లా సమగ్ర స్వరూపం"

తెలంగాణ సారసతపరిషత్తు ,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రధాన సంపాదకులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సంపాదకులుగా డాక్టర్ జె . చెన్నయ్య సంపాదకులుగా 431 పేజీలతో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో "సిద్దిపేట జిల్లా సమగ్ర స్వరూపం" గ్రంథ రూపంలో రావడం ఆనందించదగ్గ విషయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ సారస్వత పరిషత్తు గా పేరు మార్చుకొని "పరిషత్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అలాంటి కోవ లోకి చెందిన, కొత్తగా తలపెట్టిన విశిష్ట కార్యక్రమము "జిల్లా ఉత్సవం".

ప్రతి జిల్లా భూభాగాన్ని నిర్ణయించుకుని, ఆ పరిధిలోని చరిత్ర, సంస్కృతి ,సాహిత్యం రకరకాల ప్రక్రియలో కొనసాగుతున్న కృషిని ,బాల సాహిత్యం, కథ సాహిత్యం, జాతరలు, ఉద్యమాలు , త్యాగమూర్తులు నీటి పారుదల రంగం, వ్యవసాయం మొదలగు అంశాల పైన ఆధారాలతో కూడిన ప్రామాణిక వ్యాసా

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 783వ రోజు 'తెలుగు పాట - ఎగరేసిన బావుటా' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు.'తెలుగు పాట - ఎగరేసిన బావుటా' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా... -సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

విశ్వవ్యాప్తము

విశ్వవ్యాప్తము నాటునాటు పదమే విజ్ఞానసజ్యోతిగా
విశ్వాసమ్ముపురస్ఫూర్తిన్ కరములన్ వెల్గించెనీపాటతో
నాశ్వాసమ్మయి చంద్రబోసు రచనానందమ్ముసత్కీర్తియ
స్దశ్వమ్మై పరుగెత్తెనానటనలోనాస్కారు తార ద్వయిన్!!.
బళిరా! పాటతెలుంగు వెన్నెలలుగాపాడించె సంగీతమున్
గళమున్ మాధురి కీరవాణియశమున్ గానమ్ముసంప్రీతమై
తళుకుల్దొంపిన రాజమౌళినడతన్ తాదాత్మ్యరత్నత్రయిన్
కళలో శోభల నాటునాటు నిలిచెన్గర్వమ్మునారారుగా!!
ఆరారారెసు చిత్రబోసు కలమందాసంద సందోహమై
పారెన్ పాటగ నాటునాటు గళమున్ బ్రహ్మాండమున్ నిండుచున్
ధీరుండై స్వర కీరవాణి లయలో తీపిన్ ప్రసాదమ్మునై
సారథ్యమ్మున రాజమౌళి నడకాస్కారమ్ముసౌభాగ్యమై
చంద్రబోసుకలముమెచ్చెజగతినిండ
నాటునాటుపాటరసన నవ్యగతుల
గళము పలికెను రాహూలుకలలలోన
ధీర కాల భైరవజత కీరవాణి.
పొందెనాస్కారు బహుమతి భోగమదియె
తెలుగు జాతికి గర్వమై దీప్తినింపె
తళుకు తారక రాముడు రామ చరణ
నటన నృత్యాల సందడి దిటవునిండె
రాజమౌళి మకుటమట్లు ప్రాభవమ్ము.

-మాడుగుల నారాయణమూర్తి

నాటు పాట నాటుకుపోయింది

పల్లె ప్రజల ఊపును
నాటు మనుషుల వేగాన్ని
నాటి తనపు యువ రక్తాన్ని
భక్తి పారవశ్యపు గీతాన్ని
పక్క వారిని సైతం ఊపేలా
అచ్చ తెలుగు పదాల అల్లికతో
నాటి ఆర్థిక స్థితిని నేటి యువతకై
నాటు నాట్యవిన్యాసాల చేవతో.
గుండెలదిరేలా
గునపమేసి తొక్కినట్టుగా
తెలుగు పాట పూనకమొచ్చినట్లుగా
ఆస్కార్ అధికారుల మదిలో
తూటాగా నిలిచింది.
కనీవీనీ ఎరుగని రీతిలో
విశ్వమంతా చుట్టేసి
తెలుగోడి పోటుదనాన్ని
పొట్లగిత్తలా తన్నుకువచ్చి
తెలుగు సాహితీ ప్రభంజనంలో
యశోభూషణమై
తెలగాణ సంగీతానికి జయకేతనమై
మన కలానికి విజయకేతనమై
అందరి చూపులను
ఆకట్టుకుని
నాటు నాటు పాటలోని
అర్థమంతా వివరించి
ఆస్కారును కైవసం చేసుకుని
తెలుగు కళామతల్లి కంఠహారమై
విశ్వపు చరితలో
అజరామరమై నిల్చి
నాటు పాట నాటుకునిపోయి
చంద్రబోసు కలం సత్తాని
కళ్లముందు కత్తిలా ఝుళిపించి
మెరుపులా ఆస్కార్ని అందిపుచ్చుకుని
తెలుగు వారి కీసుపిట్ట అరుపును
రక్తమంతా మరిగి రంకెలేసేలా చేసి
చరిత్రలో మనకంటూ
ఓ పేజీ ని కైవసం చేసుకుని
కమ్మని తొక్కులా కదం తొక్కి
తెలుగు వారి పాణం ఉప్పొంగేలా
నాటు పాట ఎగజిమ్మింది రోషంగా
అలంకారాలన్నీ పాటకు అందాన్నిచ్చి
ప్రతీ తెలుగువాడి గుండెను తట్టిలేపి
పూనకమొచ్చేలా చేసిన నాటు పాటకు
శతాధిక వందనాల సమర్పణ.

-పురం మంగ

రేర్...రియల్...రివార్డ్

"ఆస్కార్"కు ఆస్కారమా
ఆ "సారం" ఆ"సాంద్రత"
ఆ "షడ్జమం" తారాస్థాయి
ఆరాటమే గానీ...
ఆ తిరుగులేని వేదికనధిరోహించడమంటే
ఆటపాటల వ్యవహారంగాదు.
ఆలు దద్దరిల్లిపోవాల"పాట"కు పురస్కృతంటే
ఆరో ప్రాణంగా భావించి అక్షరాలమర్చి
ఆసాంతం సాహితీ వాహ్యాళి సాగి
ఆపై అన్ని హంగులద్దడానికి ఫిట్టు కావలె
ఆసియాలో మోత-మోత మోత మోత మోత
ఆ స్కోరు-ఆ యవ్వారం
ఆలీవుడ్ స్థాయిని తాకేసి
ఆ సీను సినీ రంగాన్ని కుదిపేసి.
ఆహా ఆర్ ఆర్ ఆర్ నాటు-నాటు నాటు నాటు నాటు
ఆల్రౌండ్ ప్రేక్షకుల నాడిని పట్టడమేనా
ఆ "అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్"
బట్టి కూడా
ఆత్రానికి తెరదిగి
ఆనందతాండవమాడిన క్షణం
ఆకార సాకార భారతీయతలో
తెలుగు గర్వమిదె.

-ఉండవిల్లి సుజాతా మూర్తి

రౌద్రం, రణం, రుధిరం

-ఆరారార్

ప్రపంచ సినీ వేదికపై
చిందేసిన నాటు నాటు గీతం...!
తెలుగోడి పాటకు
సలాం కొట్టిన ఆస్కార్...!!
తెలుగు పాట
నాటు బీటుకు
ఆస్కార్ వరించడంతో
సినీ వినీలాకాశంలో
అంబరాన్నంటిన సంబురాలు...!!
మరొక్క సారి
దేశ భాష లందు
తెలుగు లెస్సా అని చాటిన
చల్లగరిగె బుల్లోడు చంద్రబోషు
దర్శకత్వంలో
తనకు తానే పోటీగా...
అద్భుతమైన దృశ్యాలు
తెరకెక్కించే మాంత్రికుడు
రాజమౌళి...
సంగీతంలో
అద్భుతమైన
బాణీలు వినిపించే
కీరవాణి,
రాహుల్ సిప్లిగంజ్,
కాలభైరవుల గానంతో
నృత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్
నాట్య విన్యాసంతో
జత కలిసి
నందమూరి నటరత్నం
తారక రాముడు
కొణిదెల వారసుడు
రామ్ చరణ్ తేజ్

ఘాటు ఘాటుగా

మా మిరప చేలో
రాలిన చుక్కలు పూలై పూసినట్టు
జోరుమీదున్న ఎర్రమిరపకాయలు
సూరీడికి శుభోదయం చెప్పినట్టు.
తెల్ల జొన్న చేలో
పాలకంకులు పిడకల తంపిలో
వేడి చేసి అటుకులు రాల్చి తిన్నట్టు
వరిమొలకలు యాసంగి పొలంలో
పచ్చని బోనం ఎత్తుకున్నట్టు.
కుర్రకారు సిర్రగోనాటలో
చిర్రతో పెద్ది కోట్టినట్టు
గోకులాష్టమి నాడు
కన్నయ్య గుడిలో
ఎగిరి గంతేసి ఉట్టి గొట్టినట్టు.
తెలుగు పాటకు
చల్లగరిగె నుండి ఆస్కార్ పట్టాభిషేకం
మా కనుకుంట్ల చంద్రబోసుకు
జగమంతా పులకించి చప్పట్లతో
ఈలలతో హర్షాతిరేకాలు.
తెలంగాణ పల్లె యాస
అసోయ్ దూలోయ్ ఆటగా
విశ్వానికి మా పల్లె ప్రేమతో
చిగురంత జమ్మాకు పంచింది.
పాటమ్మను విడిచి ఉండలేనని
పూర్ణ చంద్రుడు పల్లె పదాలతో
కోలాటమాడుతుండు
ఆ ఆటలో నాటు నాటుగా పాటకు
ఆస్కార్ అవార్డు చిరునామా.
మా తెలంగాణా తల్లికిది
ఆస్కార్ అవార్డు గర్వకారణం
రాజసం ఉట్టిపడే రాజమౌళి
చిత్రం యూనిట్ కు పారిజాత
పూలతో ఆనందాభిషేకం.

-ఏడెల్లి రాములు

ఘన పురస్కారం

తెలుగు పాట ఎగరేసినది ఘనకీర్తి బావుటా
ఆస్కార్ వేదికపైన అంగరంగ వైభవమున
ఆస్కార్ పురస్కారమే ఘనపురస్కారమని
విశ్వవేదిక పైన వినిపించేను ఈ గీతం.
నాటు నాటంటూ అచ్చతెలుగు మాండలికం
తెలుగు వారి జీవనశైలిని తెలియజెప్పెను
తెలుగు సినిమా ఘనచరిత్ర మారుమ్రోగిన శుభ తరుణం
తెలుగువారి ఘనకీర్తి దశదిశల విస్తరించెను నేడు.
చిన్నారులనుండి పెద్దవారిదాకా
మనసును ఉర్రూతలూగించినదీపాట!
తెలుగు చిత్రసీమకు మణికిరీటమై
బాసిల్లెను నాటు నాటంటు జానపదం
యువనటుల అభినయం
నభూతో నభవిష్యత్ అన్నట్లు
సమకాలీన సంగీతం వినిపించె
కీరవాణి ఆస్కార్ వేదికపై
తెలుగు మాండలిక భాషావేశమిాగీతం
చంద్రబోస్ కలం నుండి జాలువారేను ముత్యాలసరాలై
రాహుల్ కార్తికేయల స్వరయుగళం వీనులవిందుగా
విరిదండను కూర్చిన పోగుబంధంగా
అభినవ శిల్పి రాజమౌళి సృష్టి !.
గీతాలెన్నో సుమధుర
సంగీతఝురులు తేటతెలుగు భాషలోన
నేటి వరకు దక్కని గుర్తింపు
ఈ పాటకు పట్టాభిషేకం
తేనేలూరే తెలుగు వెలిగేను
ఆ గగనాన ఆ చంద్రతారార్కమై!.
ప్రపంచ సినిమా చరిత్రలో
సమున్నత శిఖరం ఆస్కార్ అవార్డు
ఆస్కార్ అందుకునే అవకాశం
యేకొద్ది మందికో
నేడీ పాట
సూడు నాటు నాటంటూ
అందరి హృదయాల్లో ఆనంద భైరవిగా
సహజసిద్ధ భావం
ఎగసెను సీమాంతర ఖ్యాతితో
సంగీతానికి ఎల్లలు లేవని
భాష ఏదైనా భావమేదైనా
ప్రతి హృదిలోన ఆనంద తాండవం!.



- లక్ష్మారెడ్డి పసుల

కీర్తి బావుటా

సంపంగి మల్లె విరజాజి పారిజాతాల
సుగంధ పరిమాళాల విరిజల్లె
నక్షత్రాలనే పూదోటలో
రారాజుగా వెలుగొందుతున్న చందమామ
చమత్కారమైన మాటపాటల మాంత్రికుడు
నా పాట జూడు నా ఆట జూడు
నాటు నాటు అంటూ ఆస్కార్ అవార్డుతో
విశ్వవ్యాప్తమై కీర్తి అనే బావుటాను
ఎగురవేసిన చంద్రుడు చంద్రబోసు.
వసంతగానకోకిల
చిలుకపలుకుల కీరవాణి
దర్శకత్వంలో
తనకు తానే పోటీగా...
అద్భుతమైన దృశ్యాలు
తెరకెక్కించే మాంత్రికుడు
రాజమౌళి...
సంగీతంలో
అద్భుతమైన
బాణీలు వినిపించే
కీరవాణి,
రాహుల్ సిప్లిగంజ్,
కాలభైరవుల గానంతో
నృత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్
నాట్య విన్యాసంతో
జత కలిసి
నందమూరి నటరత్నం
తారక రాముడు
కొణిదెల వారసుడు
రామ్ చరణ్ తేజ్

నాటు పాట ప్రపంచం నోట

ఎడారిలో ఒయాసిస్సులా
చల్లని మలయసమీరంలా
ఒక్కసారి మనసుకు తగిలింది
ఆ చల్లని వార్త.
ఆస్కార్‌ను కలలో కూడా
ఊహించని పరిస్థితుల్లో
ఆస్కార్ కు అసలు ఆస్కారం లేదన్న
నిరాశ
మారిన దశ
నాటు నాటు నామినేషన్ సంచలనం.
కొన్ని నెలల నిరీక్షణకు తెర
నాటు నాటు
అంతర్జాతీయ వేదికపై ఆడి పాడి
ఒక పెను సంచలనం
త్రిబుల్ ఆర్ అదిరింది!!.
ఇది తెలుగోడు మోగించిన
విజయఢంకా
దద్దరిల్లింది విశ్వమంతా
ఇది యావత్ తెలుగుజాతి విజయం
యావత్ భారతజాతికే గర్వకారణం!!.
తెలుగుజాతి స్వప్నం నెరవేరిన
ఈవేళ
తెలుగోడి నాటు నాటు
చరిత్ర సృష్టించి
మరొక జీ.కె.ప్రశ్నగా
చరిత్ర కెక్కింది నేడు
అచ్చమైన తెలుగు పాట
నాటు నాటు
దుమ్మురేపిన బీటు
తొడుక్కుంది ఆస్కార్ కోటు!!.
మౌనంగానే ఎదగమని చెప్పిన చంద్రబోసు
ప్రపంచస్థాయికి క్రమంగా ఎదిగి
తానేంటో నిరూపించుకున్నాడు
ఈనాడుబోస్ ఈజ్ బాస్
శభాష్!!.

- వరిమి వెంకట సత్యమూర్తి

ఆర్ ఆర్ ఆర్

మూడు ఆర్ల లోన ముచ్చటగను పాడి
నాటు నాటు యనుచు వాట ముగను
తెలుగు పాట కీర్తి వెలుగును తలయెత్తె
ఆస్కరు గను గెలిచె నవని యందు!.
అచ్చ తెలుగు లోన అల్లిరి పాటను
విశ్వ మందు వెలిగె విరివి గాను
అంది పుచ్చు కొనెను ఆస్కారు బహుమతి
చరత లోన నిలచె నిరత ముగను!.
- జక్కని గంగాధర్

వెండి తెర విశ్వవేదిక

నాటు నాటు నాటంటూ మన పాట
ఘాటు ఘాటు ఘరం మసాలా లా
వ్యాపించి
మాసు క్లాసు లను సంతృప్తి పరిచింది.
ఎప్పుడెప్పుడా అంటూ చకోరమైన
ఎదురుచూపులకు ఎదురొచ్చి వాటేసుకుంది
అపురూపమైన ఆస్కార్ అవార్డు....
చంద్రబోస్ సాహిత్య చకితమే
మాండలికాలతో మాయాజాలం
కీరవాణి మర్మమే రాగాలతో ఎదమీట.
తడబడని అడుగుల తప్పెట
వాయిద్యంలా తలామణికమయ్యింది
చిత్రంలో తారక్ చరణ్ ల సయ్యాట.
సరిలేరు మాకెవ్వరంటూ
మధురమైన గళాలతో మత్తెక్కించిన
రాహుల్ కార్తికేయల స్వర గళం.
నభూతో న భవిష్యత్ లా తెరకెక్కించిన
రాజమౌళి విధానం పంట పండిన
దానయ్య సామ్రాజ్యం.
మొత్తంగా తెలుగు పాటకు పట్టాభిషేకం
వెండి తెర విశ్వవేదికలో స్వర్ణాభిషేకం
శోభకృత్ ఉగాదికి సుందర ఆహ్వానం.

- నగుమారి రాజన్న

సంగీతవాణి దర్శకత్వంలో
నాటుకే నాటు నాటు అని
పాటలోని ధీరత్వం
రాహుల్ సిప్లిగంజ్
కాలభైరవుల గొంతులో
రసరమ్యమై గానలహరిలో
ఓలలాడింప జేసిన
కీర్తి బావుటా కీరవాణి.
త్రిబులార్ లో
రామ్ చరణ్ తారక్ ద్వయ
స్టెప్స్ అద్వితీయమై
చెవులు దద్దరిల్లేల
విజయ శంఖారావం దిగంతరాలకు
చెవులు పెక్కుటిల్లేల
ప్రపంచ శిఖరాగ్రమై విజయ బావుటాను
ఎగురవేసిన మనతెలుగుబిడ్డ
రాజమౌళి ధన్యజీవి
తెలుగు సినీజగతికే అద్వితీయం
ఆస్కార్ అవార్డ్ రాజమౌళి
జగద్విఖ్యాతుడు.

-ఎం. వీరకుమారి

జయహో తెలుగు ఘనత

చంద్రబోసు కలం!
రాహుల్ కాళభైరవ గళం!
కీరవాణి సంగీతం!
రాజమౌళి కూర్పు చిత్రం!
తెలుగు సత్తువ
మోగినట్లు!
అక్షరం స్వరం
చెలరేగి పూనకమొచ్చినట్లు!
రంకెలేసి బసవన్న
ఆడినట్టు!
శివుడు జనపద దేవుడై
ఆనంద తాండవమాడినట్టు!
నాటుకు నీటుగా!
ఇంగ్లీషు సంస్కృతి భేషు భేషు అంటూ
వావ్... వావ్ మ్రోతలతో
భారత మాతకు
తెలుగు తల్లి
నోము నోచినట్టు!
ఆస్కార్ పురస్కారం
సరస్వతీ వీణ
తీగ మీటి ఆశీర్వాద స్వీకారం!
హంస జోరుగా జేజేలు!!
దేశ భాషలందు తెలుగు లెస్స!
తెలుగువాడి కలం గొప్ప!
జయహో! జయహో!!
నాటు పాట!
కొత్త కీర్తి జాతరకు బాట!!

- జె.నరసింహారావు

భూమి దద్దరిల్లేలా...
చిందులేసి
ఖండాంతరాలలో
తెలుగోడి చత్తా చాటిన
రౌద్రం...! రణం...!! రుధిరం...!!!.

- పులేందర్ కస్తూరి

పల్లె పదం నాటు !

మాటలు పుట్టిన తర్వాత
అక్షరాలు పుట్టినవేమో
ఉరుములు మెరుపుల వలె!
ముందు వచ్చిన మాటల కన్నా
వెనుక వచ్చిన అక్షరాలు కొమ్ములై
మాటకు పదును పెడుతున్నవి!
నాటు అంటే మోటు కాదు
నాటు అంటే నాణ్యత నమ్మకం!
మాటకు యాసకు పదాలు
జీవం పోస్తున్నవి!
అక్షరాలకు ప్రాణం పోస్తే
అవి అజరామరాలై నిలుస్తవి
అవి శరాలై దూసుకు పోతవి!
అక్షరాలు అక్షయ తూనీరాలు!
అక్షరానికి మెరుపుల మెరుగులు
దరువులు అద్దితే
అవి నడక కే నాట్యం నేర్పుతవి!
విశ్వవేదికపై పల్లె పదం "నాటు"
అది అర్జునుని శరమై
ఆస్కార్ అవార్డును చేదించింది!
పల్లె పదానికి పట్టం కట్టింది!
(నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు లభించిన సందర్భంగా)

- పి.బక్కారెడ్డి
9705315250

విశ్వయవనికపై

విశ్వయవనికపై దీటుగానిలిచి
పాశ్చాత్యుల కరతాళధ్వనులలో
అగ్రరాజ్యం అమెరికాగడ్డపై
మన జానపదానికి
ఘనపట్టాభిషేకం జరిగింది
రచయిత భావనాశైలి
సంగీతజ్ఞుని లయజ్ఞానం
గాయకుల గాత్రసౌందర్యం
నృత్యకారుని అడుగులసవ్వడులు
నటుల సమయపాలనాసౌందర్యం
పాదాలకదలికలలో
జానపదనృత్యరీతులు జతకూడి
ఎల్లలుదాటిచాటినన
భారతీయులప్రతిభాపాటవాలు
ప్రపంచపటంలో తెలుగువాడి
మేధవాడిచూపిన మనపాట
"నాటునాటు" నేటి ఆధునికనాగరికతలో
తన ప్రతిభ మెరిపించి
శతాబ్దాలకలకు జేజేలుపలికింది
అదే అందాల అజంతభాష విన్యాసం.

-డా.మైలవరపు లలితకుమారి
9959510422

చెన్నై తెలుగు వెలుగు సంక్షేమ సంఘం వారు ఉగాది సందర్భంగా మార్చి 12 న ఏడు మంది బాల సాహితీవేత్తలకు తెలుగువెలుగు పురస్కారాలు అందించారు.పురస్కారాలు అందుకున్నవారిలో ఆర్వీ కృష్ణస్వామి రాజుళితిరుపతిరి, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్-నెల్లూరు, బెహరా ఉమామహేశ్వర రావు-పార్వతీపురంరి, సంగనభట్ల చిన్న రామకిష్టయ్య-ధర్మపురి, దార్ల బుజ్జిబాబు-చిలకలూరిపేట, యు.విజయశేఖర్ రెడ్డి-ప్రొద్దుటూరు, చెన్నూరి సుదర్శన్ - హుజురాబాద్, సంఘ అధ్యక్షుడు అల్లిగం రాజశేఖర్, రచయిత డాక్టర్ బెల్లంకొండ నాగేశ్వర రావు, సాహితీ ప్రియులు గుడిమెట్ల చెన్నయ్య, పసుమర్తి బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'నల్ల సూరీడు' పుస్తకావిష్కరణ

ప్రముఖ రచయిత్రి రోహిణి వంజారి రచించిన "నల్ల సూరీడు" పుస్తకావిష్కరణ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. అలానే కృష్ణమూర్తి వంజారి రాసిన "నాలుగు అడుగులు గ్రంథం విడుదల కార్యక్రమానికి ఆదివారం రవీంద్రభారతిలోని జయరాజ్ ప్రివ్యూ థియోటర్స్ వేదికైనది. తొలుత జ్యోతి ప్రజ్వలనతో సభా పర్వం మొదలైంది. ఈ సందర్భంగా సాహితీవేత్త సుధామ మాట్లాడుతూ రోహిణి వంజారి తన పుస్తకంలో సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను అద్దం పట్టేలా అద్భుతంగా రాశారని కితాబిచ్చారు. ఆమె కలం నుంచి జాలువారిన కథలు సామాజిక స్పృహతో ఆలోచించేలా ఉన్నాయని ప్రశంసించారు. ఆమె భవిష్యత్తులో సామాజికపరంగా ఉపయుక్తంగా, మేలు జరిగేలా మరిన్ని పుస్తకాలు వెలువరించాలని ఆకాంక్షించారు. తెలుగు సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలు అదిరోహించారన్నారు. సాహితీవేత్త జగన్నాధ శర్మ, రచయిత్రి కన్నెగంటి అనసూయ, రచయిత రాంరెడ్డి, సినీ గేయ రచయిత మౌనశ్రీ మాలిక్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయితలు రోహిణి వంజారి, కృష్ణమూర్తి వంజారి దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు.

ఆల్ టైం రికార్డ్ గా.. ఖమ్మం మార్కెట్ మిర్చి రేటు..!

ఖమ్మం,మార్చి 15: వ్యవసాయ మార్కెట్లో బుధవారం తేజ రకం ఎండు మిర్చి కొనుగోళ్ల రేటు ఆల్ టైం రికార్డ్ గా చరిత్రకెక్కింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మిర్చి రేటు కింటాకు రూ . 22,500 పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎండుమిర్చికి జాతీయంగా.. అంతర్జాతీయంగా మంచి రేటు ఉండడం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో నాణ్యమైన ఎండుమిర్చి రావడం, మార్కెట్ అధికారులు, పాలకవర్గం పకడ్బందీ చర్యలు చేపట్టడంతో మిర్చి రేట్లు ఆల్ టైం రికార్డు గా మారాయి.

జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్ష మల్లేశం మార్కెట్లో జెండా పాటలను నిరంతరం పర్యవేక్షిస్తుండడంతో రైతులకు ప్రయోజనం కలుగుతుంది. మంగళ వారం రూ . 21, 800 పలికిన ఎండుమిర్చి రేటు ఒక్కసారిగా బుధవారం మరింత పెరిగి 22,500 కు చేరడంతో నాణ్యమైన మిర్చీని పండించిన రైతులను, కొనుగోలు చేసిన ఖరీదు కమిషన్ వ్యాపారులను మార్కెట్ కమిటీ పాలకవర్గం ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు.



08.03.2023న సాహితీజిగీష సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రీ త్యాగరాయ గానసభ కళాదీక్షితులు కళావేదికయందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం సభలో పొత్తూరి జయలక్ష్మిని (సాహిత్యం)సగౌరవంగా సన్మానిస్తున్న కమలాకర భారతి (ముఖ్యఅతిథి), సంస్థ అధ్యక్షురాలు డా॥పులిగడ్డ విజయలక్ష్మి. చిత్రంలో యం.భారతి, బి.దివ్య, డా॥పి.ప్రవంతి, జి.పద్మావతి.



రుద్రకవి కావ్యాలు ప్రత్యేకం

తెలుగు సాహిత్యంలో కందుకూరి రుద్రకవి రచించిన కావ్యాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో సోమవారం శతాబ్ది క్రితం మహనీయులు యాదిలో పేరిట జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా కందుకరి రుద్రకవి సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రుద్రకవి కావ్య రచనలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయన్నారు.

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

'బుధవారం బాధ్వా' పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ వలిపే

(ప్రథమ)

మమతల కోవెల ఆమె

అవనికి 'మణిదీపం ఆమే'లే
చెరగని ప్రియ దరహాసాల జల్లే.
మహిలోన పూసినా పువ్వా
మధురాతి మధురనీపు నవ్వా
త్యాగాల ఘనివి రాగాల వనివి
తొలి పొద్దు పొడుపు స్వరగానానివి.
మలి పొద్దు సంధ్యల్లు దీపానివి
అందరినీ సేవించేటి నైజానివి
ద్వారానికి ప్రియ హారానివి
గడపల్లకే నీవు పసుపు కుంకానివి.
ముత్యాల ముగ్గైన వాకిట్లో సిరివి
నీమోము వెలిగేటి చల్లని జాబిల్లివి
మెరుపే బుగ్గ నునుసిగ్గైన శ్రీవల్లివి
నట్టింట నడయాడే కులదైవానివి
ఏ పూజకు నోచని ఓ రూపానివి
అలుపెరుగని ఆరాటానివి
దిన దినము పోరాటానివి
అత్తింటి సేవకే నీవు అంకితానివి
పతిలో నీవు అర్ధ భాగానివి.
అందానికి నీవేలే అందానివి
అనురాగాలకే నీవు సంకేతానివి
అనుబంధాల సమకూర్పు దారాని
భారతి సంస్కృతి కనుసంధానివి .
కన్నబిడ్డల ననిదించు వంశ కీర్తివి
వసుదలో నీకునీవే హిమ శిఖరానివి
మగవలేక మహినే మున్నది
జీవధాతువు లేని శూన్యమన్నది.
మహిళా దినోత్సమొక్క రోజేగాదు
నిరంతరం మహిలే గాద మీ శ్వాస
ఆశా ధ్యాస ఒక్కమాటతో తీరేదా అది
మరొక్క నాటితో అది ఆగేదా.

-విజయ కుమారి
9100634635

(ద్వితీయ)

స్ఫూర్తిదీపం నీవు

ఆంక్షల అగాధాలు దాటుకుని అందలాలు ఎక్కినావు,
ఛాందస భావాలు చెరిపి చంద్రునిపై కాలు మోపినావు,
మూఢ నమ్మకాలను మూటగట్టి ముస్ముందుకు నడచినావు,
ప్రగతికై మేథస్సుకు మెరుగుపెట్టి మేలిమి ఫలితాలిచ్చినావు,
నీవో పోరాట శక్తివై.
అమాయకపు ముఖతెరలు తీసి ఆవేశమైనావు,
అకృత్యాలను కాల్చే కవితాగ్నివై చైతన్యం నింపినావు,
అణచివేతను ఆవిరిచేసి సమాజంపై స్ఫూర్తిచినుకులు కురిపించావు,
అంతరాలను ఖైదు చేసి అభివృద్ధిని చూపావు,
నీవో నవ్య నారీ శరానివై.
ఇంటా బయటా సమయపాలన సాగించే సాహసివే నీవు,
కన్నీటిని కత్తులుగా మలచి కలియుగమున కాళికవైనావు,
బంధాల సౌధానికి ప్రేమ ప్రాకారమై నిలిచావు,
చిరునవ్వులు వరమిస్తూ,
చింతలను తరిమెస్తూ చిన్మయవై వెలిగినావు,
సవ్యసాచిగా కష్టించి ఇంటికే మణిదీపమైనావు
అందుకో ఈ జేజేల పద సుమాలు!

-జూపూడి సుధారాణి
8341524905

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.